# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

సోమవారం - 21 - ఏప్రిల్ - 2025 : పేజీలు 12


## గోశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, ఏప్రిల్ 20 మనంన్యూస్ ప్రతినిధి :** అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్దగల ఇస్కాన్ గోశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సందర్శించారు. ఆదివారం ఇస్కాన్ గోశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ గోవులకు పచ్చ గడ్డి, అరటిపండ్లు, బెల్లం స్వయంగా తినిపించారు. ఈ సందర్భంగా ఇక్కడ ఎన్ని ఆవులు ఉన్నాయి, గోశాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు, ఎన్ని ఎకరాల

మిగతా 2లో

## 75 ఏళ్ల యువకుడు చంద్రబాబు..



- దేశంలో ఏపిని నెంబర్ 1 స్థానంలో తీసుకు రావడానికి కృషి చేస్తున్నారు
- అనంత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం ఏప్రిల్ 20 మనం బ్యూరో :** తెలుగుదేశం అధినేత, రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 ఏళ్ళ వయసులో కూడా యువకుడిలా పనిచేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలో ప్రథమ స్థానంలో నిలపడమే ఆయన ధ్యేయమని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కొనియాడారు. ఆదివారం నగరం లోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు

మిగతా 2లో



# చంద్రబాబు ఎప్పుడూ నవ యువకుడే..

**అనంతపురం సిటీ ప్రతినిధి ఏప్రిల్ 20 మనంన్యూస్ :** అనంతపురం అర్బన్ నియోజకవర్గ చరిత్రలో గతంలో ఎప్పుడూ లేని విధంగా, కనివిని ఎరుగని రీతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు జరిగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఒక పండుగ వాతావరణంలో ఈ వేడుకలు నిర్వహించారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ముందుగా అర్బన్ టీడీపీ కార్యాలయంలో వేడుకలను ప్రారంభించారు. అక్కడ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం అర్బన్ టీడీపీ కార్యాలయం నుంచి టవర్ క్లాక్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, ఎం.ఎస్.రాజు స్వయంగా బైక్ నడిపారు. ఎంపీ అంబికా, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ కూడా ఈ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. టవర్ క్లాక్ వద్ద చంద్రబాబు భారీ కటౌట్ కు క్రేన్ సాయంతో పాలాభిషేకం చేశారు. అలాగే 75 కిలోల కేకును కూడా కట్ చేశారు. వేలాదిగా టిడిపి నాయకులు ఈ వేడుకల్లో పాల్గొనడంతో ఒక సందడి వాతావరణం కనిపించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ చంద్రబాబు మాకు దైవం లాంటి వ్యక్తి అని ఆయన ఎప్పుడూ నవ యువకుడిలా పని చేస్తుంటారని అన్నారు. టిడిపిని స్థాపించి ఎన్టీఆర్ దేవుడయ్యారని అదే పార్టీని తన భుజ స్కందాల మీద మోస్తూ చంద్రబాబు కూడా దేవుడయ్యారన్నారు. ఒక దైవానికి తప్ప ఇంతటి ఆరాధన అభిమానం మరెవరికి ఉండవన్నారు. ఆయన విదేశాల్లో

మిగతా 2లో




- అనంతపురం నియోజకవర్గ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో చంద్రన్న జన్మదిన వేడుకలు
- స్వయంగా బైక్ నడిపిన ఎమ్మెల్యేలు దగ్గుపాటి, ఎంఎస్ రాజు
- కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబికా, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్
- 75అడుగుల చంద్రబాబు కటౌట్‌కు పాలాభిషేకం
- 75కిలో కేక్ కట్ చేసి సంబరాలు
- గల్లీ నుంచి ఢిల్లీ దాకా చంద్రన్న క్రేజ్ ఏంటో కనిపిస్తోంది..ఎమ్మెల్యే దగ్గుపాటి
- కార్యకర్తలు, నాయకుల ఆత్మస్థైర్యమే నారా లోకేష్



## రాష్ట్రం బాగుపడాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యం

- అంగరంగ వైభవంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు
- పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి సవితమ్మ



మిగతా 2లో

## చంద్రబాబు వంద వసంతాలు పూర్తి చేసుకోవాలి

- చంద్రబాబు జన్మదినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ కాలవ

**రాయదుర్గం ఏప్రిల్ 20 మనంన్యూస్:** ప్రపంచంలోనే మన రాష్ట్రం అగ్రగామిగా ఎదగాలని అను క్షణం పరితపిస్తున్న మహానేత చంద్రబాబు మరో 15 ఏళ్ళు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు



మిగతా 2లో



# విజయాలకు పొంగిపోడు...అపజయాలకు కుంగిపోడు

- చంద్రబాబు అంటేనే స్థిరత్వం, నిలకడ, ఉక్కు సంకల్పం
- సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత
- తిరుమలదేవర దేవస్థానంలో చంద్రబాబు గోత్రనామాలతో అర్చనలు
- మనవడు పరిటాల రవీంద్ర, మనవరాలు పరిటాల అమైరాతో కలిసి కేక్ కట్ చేసిన సునీత
- చంద్రబాబు చిత్రపటాన్ని ముద్దాడిన పరిటాల రవీంద్ర, అమైరా
- రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా చంద్రన్న జన్మదిన వేడుకలు

**అనంతపురం, ఏప్రిల్ 20, మనం న్యూస్ :** విజయాలకు పొంగిపోకుండా.. అపజయాలకు కుంగిపోకుండా 47ఏళ్లుగా రాజకీయాలు చేస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. సీఎం చంద్రబాబు 75వ జన్మదిన వేడుకల్ని రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆరు మండలాల్లో నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అన్ని చోట్లా ఆలయాల్లో పూజలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రామగిరి మండలం తిరుమల దేవర వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు గోత్రనామాలతో అర్చనలు నిర్వహించారు. ఆయన నిండు నూరేళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అక్కడే కార్యకర్తలు, నాయకుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆతర్వాత అనంతపురంలోని

మిగతా 2లో



## చంద్రబాబు ఎప్పుడూ నవ యువకుడే

ఉన్నా ఒక తిరునాళ్ల తరహాలో జన్మదిన వేడుకలు గల్లీ నుంచి ఢిల్లీ వరకు జరుగుతున్నాయన్నారు. గతంలో అర్బన్ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదనినేనుఎమ్మెల్యేగావచ్చినతర్వాతముఖ్యమంత్రిచంద్రబాబు సహకారంతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలు నాయకుల ఆత్మస్థైరమే నారా లోకేష్ అని ఆయన ప్రోత్సా హంతోనే కోటి సభ్యత్వాలు చేసినట్లు వివరించారు. మరోవైపు ఎంఎస్ రాజు మాట్లాడుతూ చంద్రబాబు నిత్య పోరాట యోధుడని ఆయన వేసిన అభివృద్ధి, సంక్షేమ బాటలు రాజకీయాల్లో ప్రతి ఒక్కరికిస్ఫూర్తిఅనిఅన్నారు. ఈకార్యక్రమంలోఅనంతపురంఅర్బన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## 75 ఏళ్ళ యువకుడు చంద్రబాబు..

ఘనంగానిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు75ఏళ్లలో కూడా యువకుడిలా కష్టపడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నెంబర్‌వన్‌స్థానంలోఉంచాలనికృషిచేస్తున్నారన్నారు. పరిశ్రమలు, వ్యవసాయం, విద్య, వైద్యం, ఉద్యోగ కల్పన వంటి అనేక అంశాలలో రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్‌గా ఉంచడమే చంద్రబాబు ప్రధాన ధ్యేయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా ఆయన న్యాయకత్వంలో అనంతపురం జిల్లా అన్ని విధాలాఅభివృద్ధిచెందిరాష్ట్రంలోప్రథమస్థానంలోరాగలదన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాస్ జిల్లా టి.డి.పి.అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, టౌన్ బ్యాంక్ చైర్మన్ మురళి,సుధాకర్ నాయుడు,స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సీఎం చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## విజయాలకు పొంగిపోడు.. అపజయాలకు కుంగిపోడు

తన నివాసంలో తన మనవుడు జూనియర్ పరిటాల రవీంద్ర, మనుమరాలు పరిటాల అమైరా రవీంద్రతో చంద్రబాబు జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. పరిటాల రవీంద్ర, అమైరా ఇద్దరూ కేక్ కట్ చేశారు. అనంతరం చంద్రబాబు చిత్రపటాన్ని ముద్దాడారు. ఇది చూసిన ఎమ్మెల్యే సునీత వారితో సందడిగా గడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఒకప్పుడు ఎన్టీఆర్ వలనే మేము రాజకీయాల్లోకి వచ్చామని.. పరిటాల రవి మరణం తర్వాత ఒక తండ్రిగా మమ్మల్ని వెన్నంటే ఉండి నడిపిస్తున్న నాయకుడు చంద్రబాబు అన్నారు. ఆయనలాంటినాయకుడు..దేశంలోమరెవరూ లేరన్నారు. క్రమశిక్షణ, అంకిత భావం, ముందు చూపు ఉన్న నాయకుడు చంద్రబాబు అని.. ఆయన జీవితంలో ఎన్నో సంక్షోభాలను చాలా ధైర్యంగా ఎదుర్కొన్నారన్నారు. గత 20ఏళ్లలో పార్టీ ఎదుర్కొన్న కష్టాలు చూసి అసలు టీడీపీ ఉంటుందా అని చాలా మంది సందేహపడ్డారని..కానీ ఆయన మళ్లీ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి..ఇదేటీడీపీసత్తాఅనినిరూపించారన్నారు. అలాంటివ్యక్తి నాయకత్వంలో మేము నడుస్తున్నందుకు గర్వంగా ఉందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## నేడు బండ్లపల్లి నుండి కష్టజీవుల పాదయాత్ర..

### ఏ.పి.వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కేశవ రెడ్డి

**అనంతపురం ఏప్రిల్ 20 మనంన్యూస్** : జిల్లాలోని నార్పల మండలం బండ్లపల్లి నుండి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారంనుండిరెండురోజులపాటు కష్టజీవుల పాదయాత్ర ప్రారంభం కాగలదని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి తెలిపారు. ఈ పాదయాత్ర మంగళవారం ఉదయం బండ్లపల్లి నుండి అనంతపురం లోని కృష్ణకళామందిర్ వరకూ కొనసాగుతుందన్నారు. అనంతరం బహిరంగ సభ జరుగునన్నారు.

# చంద్రబాబు వంద వసంతాలు పూర్తి చేసుకోవాలి

మొదటిపేజీ తరువాయి...

75వ పుట్టినరోజు వేడుకలు రాయదుర్గం పట్టణంలో ఆదివారం ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో 75 మంది గర్భిణీ మహిళలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. సొంత పుట్టినింటి వారిచ్చినట్లు కాలవ దంపతులు గర్భిణీలకు చీర, జాకిటు పిసు, పసుపు, కుంకుమ, గాజులు అందచేశారు. ఆడపడుచులకు సంపూర్ణ ఆరోగ్యన్ని ప్రసాదిస్తూ సుఖ ప్రసవం జరిగేలా ఆ భగవంతుడి ఆశీసులు అందచేయాలని దీవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 75 ఏళ్ల వయసులో కూడా పాతికేళ్ల యువకుడిలా నిత్యం గంటల తరబడి రాష్టాభివృద్ధికి ఎంతగానో శ్రమిస్తున్నారన్నారు. ఆయన నాయకత్వంలో పని చేస్తుండటం చాలా గర్వాంగా బావిస్తామన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఐటి విప్లవం ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని ఘననీయంగా పెంచడంతో పాటు రాష్ట్ర ప్రతిష్టను ప్రపంచానికి తెలియచేసారన్నారు. పల్లెల్లో వ్యవసాయం చేసుకొంటున్న రైతు బిడ్డలు సహితం అగ్రదేశాల్లో అత్యున్నత స్థానాల్లో సాంకేతిక మేధావుల్లా ఉద్యోగాలు సాధించటానికి బాటలు వేశారన్నారు. నేడు సమాజ పురోభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రభాగాన ఉంచాలన్న తపనతో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ శరవేగంగా ముందుకు తీసుకెళ్ళాటానికి పరితపిస్తున్నారన్నారు. అలాంటి గొప్ప నేత మరో 15 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉంటేనే రాష్ట్రం అనుకున్న ఫలితాలను చేరుకోగలదని విశ్వాసం వ్యక్తపరిచారు. అలాంటి గొప్ప నాయకుడు నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో జీవించాలని కాలవ ఆకాంక్షించారు.

## గోశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



విస్తీర్ణంలో గోశాల ఉందన్న విషయాలు ఆరా తీసారు. ముఖ్యంగా గోవులన్నీ బలంగా ఉన్నాయా లేదా రోజు ఉదయం, మధ్యాహ్నం సాయంత్రం వాటికి ఇవ్వడానికి గడ్డికి ఇబ్బంది ఉందా తదితర వివరాలను ఇస్కాన్ గోశాల ఇంచార్జిని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇస్కాన్ గోశాలలో 440 ఆవులు ఉన్నాయని, 2.70 ఎకరాలలో గోశాల ఉందని, గడ్డికి ఎటువంటి ఇబ్బంది లేదని ఇస్కాన్ గోశాల ఇంచార్జి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోవుల సంరక్షణ బాగా చేయాలన్నారు. అనంతరం గోశాలలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు జిల్లా కలెక్టర్ కు పూర్ణ కుంభ స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా గోశాలకు అవసరమైన అదనపు భూమి కేటాయించాలని జిల్లా కలెక్టర్ ని ఇస్కాన్ గోశాల ఇంచార్జి కోరారు. నగరంలో పశువులు ఎక్కువగా ఉన్నాయని, వాటిని అక్కడ తీసుకెళ్లి సంరక్షిస్తామని తెలిపారు.



కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, నగర పాలక సంస్థ కమిషనర్ బాలరాజు, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, తహసీల్దార్ లు పుణ్యవతి, మోహన్ రావు, పశుసంవర్ధక శాఖ ఏడి రత్నకుమార్, ఇస్కాన్ గోశాల ఇంచార్జి దామోదర్ గౌరంగ దాస్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం బాగుపడాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యం





**పెనుకొండ ఏప్రిల్ 20 మనంన్యూస్** : సామాన్య మధ్యతరగతి రైతు కుటుంబం నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చాడని యువతకు, మహిళలకు, రైతులకు ఎలాంటి ఉపాధి అవకాశాలు కల్పించాలన్న విషయం తెలిసిన ఆర్థిక వేత్త ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని బీసీ సంక్షేమ చేనేతమరియు జౌళి శాఖామంత్రి సవిత కొనియాడారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖమంత్రి సవిత ఆధ్వర్యంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఎన్టీఆర్ విగ్రహం కు పూలమాలవేసి కేక్ కట్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి జరిగిం దంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలోనేనని అన్నారు. గత వైసిపి పాలనలో ఎన్నో అవమానాలు పడ్డారని ఈ రాష్ట్రానికి మళ్ళి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు వస్తేనే ఐదు కోట్ల ప్రజలు బాగుపడతారు అన్న ఉద్దేశంతో ఆయనకి పట్టం కట్టాలని అన్నారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి 40ఏళ్లుగా అవిశ్రాంతంగా శ్రమిస్తూ,నిత్య నూతన విధానాలతో రాష్ట్రాన్ని ఆర్థికంగా,పారిశ్రామికంగా అగ్రభాగాన నిలిపిన దార్శనికుడు అని తెలిపారు .రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, విజన్ కలిగిన నాయకుడని ప్రతి క్షణం ప్రజాక్షేమ%శీ%, ప్రతి ఆలోచన అభివృద్ధితో దూసుకుపోతున్న ఆయన విజన్, ఆయన ఉత్సాహం నేటి యువతకు, నేతలకు ఆదర్శ%శీ% అని,తెలుగు రాష్ట్రాల అభివృద్ధే ధ్యేయంగా అలుపెరుగని కృషి చేసిన శ్రామికుడు రాజకీయ నాయకులకు నిరంతర స్ఫూర్తి ప్రధాత అని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజకీయ ఉద్దండుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు

అగళి,ఏప్రిల్ 20 మనంన్యూస్ :
మండల కేంద్రమైన అగళిలోరాజకీయాల్లో అపార అనుభవంగడించినరాజకీయఉద్దండుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలను మండల టిడిపి నాయకులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తొలుత టిడిపి వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఎన్టీఆర్ ఆశయ సాధకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా75వపుట్టినరోజుశుభాకాంక్షలు చంద్రబాబు సీఎం సార్ అనే పేరుతో తయారు చేయించిన కేక్



ను కట్ చేసి పంచిపెట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నివర్గాల ప్రజలకు ఆర్థికంగా చేయూతనందించే క్రమంలో పథకాలను ప్రవేశపెడుతూ మార్గదర్శకులుగా నిలుస్తున్నారని తెలిపారు. రాజకీయాల్లో అపార అనుభవం గడించిన చంద్రబాబునాయుడు మంచి పరిపాలనాధ్యక్షుడిగా ఖ్యాతిని పొందారన్నారు. టిడిపిని దేశవ్యాప్తంగా విస్తరింపజేసి ప్రజాభ్యున్నతికి పాటుపడ్డ ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. అనంతరం ఆపార్టీ శ్రేణులు చంద్రబాబునాయుడి జన్మదినోత్సవ కేకును కట్ చేసి పలువురికి పంచిపెడుతూ సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి చంద్రబాబు అభిమా నులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అరుణాచల రమణ చరిత్ర ఎంతో ఆమోఘం

– శ్రీ అరుణాచల దర్శనం పావనం జన్మ ధన్యం



**మడకశిర,ఏప్రిల్ 20,మనంన్యూస్:** అరుణచల రమణయ్య చరిత్ర ఎంతో అమోఘం,శ్రీ అరుణాచలం స్వామి వారి దర్శనం పావనం,జన్మ సార్ధకం.1950 ఏప్రియల్14, శ్రీ వికృతి నామ సంవత్సరం చైత్ర బహుళ త్రయోదశి నాడు భగవాన్ రమణ మహర్షి భౌతిక దేహాన్ని విడిచి అరుణాచలేశ్వరునిలో ఐక్యమయ్యారు. తేదీల పరంగా నేడు భగవాన్ రమణులు మహాసమాధి చెందిన రోజు ...మహాసమాధి చెందేనాటికి రమణుల దేహం చాలా బలహీనపడింది. అసలు లేవలేకపోయింది. ఆహారం కూడా స్వీకరించలేదు. రాత్రి 8 గంటలకు, తమని కూర్చోబెట్టమని




రమణులు అన్నారు. (కూర్చోబెట్టడమంటే దిండుని ఆనుకుని కూర్చోవడమే. శరీరం సహకరించలేదు). మూతపడి ఉన్న కుడి కన్ను నుంచి చెంపపైకి ఎందుచేతనో నీళ్ళు ధారగా కారసాగాయి. పక్కనే ఉన్న స్వామి సత్యానంద వాటిని తుడుస్తూ ఉన్నారు. భగవాన్ నోటి నుంచి కూడా ఊపిరి గ్రహించటం కష్టంగా ఉంది. ఇంతలో హాలులో కూర్చున్న జనం 'అరుణాచల శివ, అరుణాచల శివ, అరుణాచల శివ, అరుణాచలా' అంటూ పాడ సాగారు.ఆనామంవినగానేస్వామి ముఖం దివ్యంగా వెలిగిపోయింది. (తన తండ్రి అరుణాచలేశ్వరుని వద్దకు వెళ్ళిపోతున్నానే ఆనందం ఏమో!) ఇంతలో ఆకాశంలో ఒక దివ్యమైన, ప్రకాశవంతమైన కాంతి పుంజం అద్భుతకాంతులు విరజుమ్ముతూ ఆ చోట (ఆ ఆశ్రమం నుంచే) నుంచి పైకి లేచి, ఈశాన్యం దిశగా అరుణాచాల శిఖరం దిశగా పయనించి వెళ్ళిపోయింది. దీన్ని దేశదేశాల ప్రజలు దర్శించారు. అదే సమయంలో 8-47 నిమిషాలకు (రాత్రి) భగవాన్ దేహం శ్వాస తీసుకోవడం ఆపేసింది.అరుణాచలేశ్వరుడువెలిగించి జ్ఞానజ్యోతి (భగవాన్ రమణులు) తన సహజ రూపంలో (జ్యోతి రూపంలో) జనులందరూ చూస్తుండగా, వెళ్ళిఅరుణాచలేశ్వరునిలోఐక్యమయ్యారు. అవధూత,అవతారమూర్తి, జీవన్ముక్తుడు, దక్షిణామూర్తి స్వరూపమైనరమణులుభౌతిక దేహాన్ని విసిరి వేశారు.రమణుల మహాసమాధి చిత్రాలను ఫోటో తీసింది హెర్నీ కార్టిర్ (1908-2004), ఈయన ప్రపంచ ప్రఖ్యాత ఫ్రెంచ్ ఫోటొగ్రాఫర్, ఆధునిక ఫోటోజనర్లిజంపితామహుడు. ఆశ్చర్యం ఏమిటంటే ఈయన రమణుల మహాసమాధికి ముందు ఏప్రియల్ 1950 లో అరుణాచలం వచ్చారు. ఆయనే ఈ చిత్రాలను తీసు భద్రపరిచారు. ఈ సృష్టిలో ఏదీ కాకతాళీయం ఉండదు. కార్యముంటే కారణముంటుందని వేదాంతం ప్రకటించింది. బహుసా రమణులే ఈ సమయానికి వీరిని ఇలా




ఇక్కడకు రప్పించి, మనలాంటి వారిని అనుగ్రహించడానికి ఈ కార్యం జరిపించారేమో! ఓం నమో భగవతే శ్రీ రమణాయ, అరుణాచల శివ నమః

**సమాచారం సేకరణ:**
**కె.సిద్దేశ్ కుమార్ సీనియర్ జర్నలిస్టు.**



## టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**మడకశిర,ఏప్రిల్ 20,మనంన్యూస్:** మడకశిర పట్టణం బాలాజీ నగర్ టిడిపి కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి 75వ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తిలు పార్టీ శ్రేణులతో కలసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు.అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా అస్పత్రిలోని రోగులకు పండ్లు, బ్రేడ్లుపంచిపెట్టారు.అక్కడే ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని వారు అన్న దానం నిర్వహించారు.ఈ సందర్బంగామాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు తరాల కోసం కృషిచేసిన శ్రామికుడు ,నదుల అనుసంధానం, కొన్ని వందల పెట్టుబ డులు, కొన్నివేల సంస్కరణలు, లక్షల్లో ప్రపంచానికి సాంకేతిక నిపుణులను అందించిన దార్శనికుడు, వందల్లో నేతలను తయారుచేసిన అధినాయకుడు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారికి అయన జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈకార్యక్రమంలోరాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ కౌన్సి లర్లు,నాయకులురాజా,ఉమాశంకర్, హను మం



తు, శ్రీనివాసులు, సీనప్ప, నాగేంద్ర, విక్రం టైలర్ ఈశ్వర్, రమేష్ ,బలరాం,వెంకట లక్ష్మమ్మ, క్లస్టర్ ఇంచార్జిలునాగరాజు, , ప్రధాన కార్యదర్శిలు, రంగే గౌడ్,పుల్లయ్య, తెలుగుయువత తిమ్మరాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బద్రి,హాస్పిటల్ కమిటీ మెంబర్ డాక్టర్ సెల్ కృష్ణమూర్తి, కట్టా మున్సిపల్ మాజీచైర్మన్‌శరణ్యసుబ్బరాయుడు,కిషోర్ ,మార్కె ట్ బాబు,గంగాధర్,నాగరాజు,రమేష్,రవి,ఈశ్వర్ , డీలర్లుఅన్నిఅనుబంధకమిటీనాయకులు పాల్గొన్నారు.

## చంద్రన్న,75వ జన్మదినోత్సవం వేడుకల్లో మోటార్ సైకిళ్ళు ర్యాలీలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

**మడకశిర,ఏప్రిల్ 20,మనంన్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినోత్సవం వేడుకల్లో మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎఎస్ రాజు పాల్గొన్నారు.ఆదివారం అనంతపురము అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన చంద్రబాబు జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే రాజు హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం పార్టీ ప్రజాప్రతి నిధులు,పార్టీ ప్రతినిధులు, తెలుగు తమ్ముళ్ళతో కలసి నగరంలో మోటార్ సైకిళ్ళు ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్బంగా అయనమాట్లాడుతూనాఆరాధ్యదైవం చంద్రబాబుకు హృదయ పూర్వక ఆర్థిక 75వ జన్మదిన శు



భాకాంక్షలు తెలియజేసారు. విజనరీ అనే పదానికి కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు అన్నారు. అభివృద్ధి అనే పదానికి నిలువెత్తు నిదర్శనం, దీర్ఘకాలిక సంక్షేమ పథకాలకు ఆద్యుడు,పేదవారిని ధనవంతులుగా చేసే గేమ్ ఛేంజర్ పీ-4 పథకం సృష్టికర్త,పేదవారి కుటుంబాలను బంగారు కుటుం బాలుగా చేస్తున్న మార్గదర్శులకునిత్యస్ఫూర్తినిస్తూ తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరింపజేస్తున్న ప్రపంచ రాజకీయ మేధావి, డైనమిక్ లీడర్, తెలుగుదేశంపార్టీజాతీయఅధ్యక్షులు,రాష్ట్రముఖ్య మంత్రి నాఆరాధ్యదైవంచంద్రబాబునాయుడు ఆయు రారోగ్యాలతో,సుఖసంతోషలతోఆనందంగా నిండు నూరేళ్లువర్ధిల్లాలని కలియుగ ప్రత్యేక్షదైవం శ్రీవెంకటేశ్వరస్వామివారినిమనసారాప్రార్థిస్తు కోరుకున్నారు.

## ముస్లీమ్ నూతన వధు వరులను (జంటను) దీవించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి



**మడకశిర,ఏప్రిల్ 20,మనంన్యూస్:** చిత్తూరు జిల్లా పలమనేరులో ఆదివారంజరిగిన పలమనేరు నియోజకవర్గం వైఎస్ఆర్సీపి ముస్లీమ్ మైనారిటీ ముఖ్య నాయకుడి వివాహంనకు పలమనేరు, మడకశిర మాజీ ఎమ్మెల్యే డాక్టర్‌తిప్పేస్వామిహాజరైనూతనవధువరులను ఆశీర్వాదించారు. ఇరుకుటుంబ సభ్యులకు అయనశుభాకాంక్షలుతెలియజేశారు.తమ ఆహ్వానం మన్నించి పెళ్లి వేడుకలకుహాజరైనమాజీ ఎమ్మెల్యే కు వారు శాలువాకప్పి పూలమాల వేసి,తీపి మెమంటో నందించి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు,ముస్లీమ్ పెద్దలు మైనార్టీ సోదరులు,యువకులు పాల్గొన్నారు.

## హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామికి విశేష పూజలు



**అమరాపురం,ఏప్రిల్ 20,మనంన్యూస్:** నొళంభ రాజులు పాలించిన అతిపురాతనమైన, ప్రసిద్ధి గాంచిన శైవ క్షేత్రమైన హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామికి ఆదివారం విశేష పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు సిద్దలింగేశ్వర స్వామి తెలిపారు. ఉదయం స్వామి వారికి వివిధ అభిషేకములు జరిపి,ప్రత్యేక అలంకరణచేసి,నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతీ తీర్థ ప్రసాదం వినియోగించారు.స్వామి దర్శనం కోసం వచ్చిన భక్తులకు తాగునిటీ సౌకర్యం,ఎలాంటి ఇబ్బందులులేకుండాఆలయ కమిటీ చైర్మన్ కె.కరేగౌడ ఏర్పాట్లు చేసారు.ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత భక్తులేకాకకర్నాటక,ఆంధ్రప్రదేశ్, తెలం గాణ, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వివిధ ప్రాంతాలనుంచిఅధికసంఖ్యలోభక్తులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**పెనుకొండ ఏప్రిల్ 20 మనంన్యూస్ :** స్థానిక మండల పరిధిలోని గుట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989-90 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఉపాధ్యాయులు హనుమంత్ రెడ్డి, రామచంద్ర మరియు ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు నాగార్జున ఆధ్వర్యంలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు80మందిపాల్గొని తమ తీపి గుర్తులు నెమరు వేసుకున్నారు. రోజంతా ఎంత ఉత్సాహంగా గడుపుతూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. దాదాపు 35 సంవత్సరాల క్రితం తామంతా ఇక్కడ పదవ తరగతి చదువుకున్నామని అప్పటి ఉపాధ్యాయులు మాకెంతో చక్కగా బోధించడంతో మేము ఉపాధ్యాయ, సాఫ్ట్వేర్ ఇంజనీర్, లాయర్లు గాను పలు ఉద్యోగాల్లో స్థిరపడినట్లు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులకు పూలమాలలతో శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో సునీల్,జనార్దన్ రెడ్డి, ప్రతాప్, రవి కిరణ్, గోవింద్,రమణ, శైలజ,కృష్ణవేణి, ప్రసన్న,భారతి పాల్గొన్నారు.



## ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**గోరంట్ల ఏప్రిల్ 20 మనంన్యూస్** : గోరంట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మండల టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అదేవిధంగా గోరంట్ల మండలం పాలసముద్రంలో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచా పేల్చి, కేక్ కటింగ్ చేసుకొని ,స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు మన రాష్ట్రంలో జన్మించడం-మన రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టంగా బావించలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో లివాల్మీకి సాధికార కమిటీ సభ్యులు బెల్లలచెరువు చంద్ర ,క్లస్టర్ ఇన్చార్జి మనోహర్, మండల ఉపాధ్యక్షుడు మూర్తి,డీలర్ ఇర్షద్,గంగాధర్, అంజినప్ప, అశ్వర్తానారాయణ ,శ్రీరాములు, రామంజి, అశోక్, మల్లికార్జున, సుధాకర్, నరసింహులు,చైతన్య,అనిల్, బి.గంగాధర్ అక్లా నాయక్,గిరి, రామంజి, లింగప్ప, తిప్పన్న, హనుమంతు, అశోక్ ,శ్రీనివాసులు తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



**పామిడి ,ఏప్రిల్ 20,మనంన్యూస్** : స్థానిక మండల పరిధిలోని గల కూటమి నాయకులు పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి 75వ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరు కలిసి పార్టీ శ్రేణులతో కలసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు.వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు తరాల కోసం కృషిచేసిన శ్రామికుడు ,నదుల అనుసంధానం, కొన్ని వందల పెట్టుబడులు, కొన్నివేల సంస్కరణలు, లక్షల్లో ప్రపంచానికి సాంకేతిక నిపుణులను అందించిన దార్శనికుడు, వందల్లో నేతలను తయారుచేసిన అధినాయకుడు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు, అయనకు మండలనాయకులుజన్మదినశుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు , తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే ఈరన్న

**మడకశిర,ఏప్రిల్ 20,మనంన్యూస్:** మడకశిర నియోజకవర్గంలో శనివారంజరిగినవివిధ శుభ వివాహ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న హాజరై నూతన వధు వరులను ఆశీర్వదించారు.మడకశిర మండలం, భక్తరపల్లి డీలర్ రంగనాథ్ కుమారుడి పెళ్లి రిసెప్షన్ కు హాజరై నూతన వధు వరులనుఆశీర్వదించారు.ఇరుకుటుంబసభ్యులకుశుభాకాంక్షలు తెలియజేసారు.అదేవిదంగా క్యాంపురం రవిశంకర్ కుమారుడి వివాహంనకు హాజరై వధువరులను దీవించారు.ఇరుకుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.తమ ఆహ్వానం మన్నించి పెళ్లి వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే ఈరన్నకుశాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మడకశిర మాజీఎంపీపీలుఅశ్వర్థరామప్ప,ఆదినారాయణ,తాలూకా రైతు అధ్యక్షులు రాజ్ గోపాల్,మున్సిపల్మాజీచైర్మన్ప్రకాష్,పుల్లీకుంటమాజీడీలర్ జయరామప్ప, టిడిపి యువ నాయకుడు పత్తికుంట నరేష్,క్యాంపురం రాజేష్, పాల్గొన్నారు.



## పండుగ వాతవరణంలో స్వర్ణాంధ్ర ప్రదాత చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

– మాజీ ఎమ్మెల్యే ఈరన్న ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



**మడకశిర,ఏప్రిల్ 20,మనంన్యూస్:** మడకశిర పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న ఆధ్వర్యంలో ఆదివారం స్వర్ణాంధ్ర ప్రదాత,బడుగు,బలహీన వర్గాల ఆశజ్యోతి,విజనరి గల రాష్ట్రముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు వారి 75వ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు పండుగ వాతావరణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా భారీ ఎత్తున ఏర్పాటు చేసిన కేక్ ను మాజీ ఎమ్మెల్యే కట్ చేసి పార్టీ శ్రేణులకు ,ప్రజలకు స్వీట్లు పంచిపెట్టారు.అనంతరం బాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్గహించారు.ఈ సందర్బంగా ఈరన్న మాట్లాడుతూ ప్రజల బాగోగులకోసం ఎన్నో సంక్షేమ పథకాలను రూపాకల్పన చేసిన ప్రజ్ఞాశాలి,అభివృద్ధియే తన ఊపిరిగా స్వర్ణాంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దేందుకు నిరంతరంగా శ్రమిస్తూ మనందరి బాగోగుల కోసం పాటు పడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సేవలు ఎంతో అమోగమన్నారు.బాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో ప్రతిఒక్కరు ఓద్దాయనకు అండగా నిలుద్దామని మాజీ ఎమ్మెల్యే ఈరన్న పిలుపు నిచ్చారు.స్థానిక ప్రభుత్వ అస్పత్రిలో రోగులకు పండ్లు,బ్రేడ్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో జిల్లారైతుప్రధానకార్యదర్శిఉగ్రనరసింహ,మాజీఎంపీపీలుఅశ్వర్థ రామప్ప, ఆదినారాయణ,రైతు తాలూకా అధ్యక్షులు రాజ్ గోపాల్, మున్సిపల్ మాజీ చైర్మన్ ప్రకాష్,యువనాయకుడుపత్తికుంట నరేష్,చెరువు ఆయకట్టు గౌడన కుంట మాజీ చైర్మన్ హనుమంతరాయ,పుల్లీ కుంట మాజీ డీలర్ జయరామప్ప,నాయకులు ఈశ్వరప్ప ,పరమేశ్వర, హనుమంతరాయప్ప, రంగనాథ్ యాదవ్,శ్రీనివాస్ అధిక సంఖ్యలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొంజరు.



## ఏపి 2047 స్వర్ణాంధ్ర విజన్ రూపకర్త చంద్రబాబు

– ప్రజల ఆశీస్సులతో మరో 15 ఏళ్లు ఏపి ప్రజలకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు సేవలు ఎంతో అవసరం

– పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా సిఎం చంద్రబాబు బర్త్ డే వేడుకలు



**పుట్టపర్తి ఏప్రిల్ 20 మనంన్యూస్** : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకల సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలసి అనంతపురంలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,ఆమె కవల పిల్లలైన పల్లె వియాన్ , వన్ష్ తో కలసి ఆదివారం ముఖ్యమంత్రి 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా అభిమానులు ,కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ఎంతో అనుభవజ్ఞుడైన సమర్థవంతమైన నాయకత్వ లక్షణాలు కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉండడటం తెలుగు ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. ఈరోజు అప్పుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఇప్పుడిప్పుడే అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని దానికి ముఖ్యకారణంఎంతో అనుభవజ్ఞుడు ,కార్య దక్షుడు ,అభివృద్ధి కాముకుడు మనకు ముఖ్య మంత్రిగా చంద్రబాబునాయుడుఉన్నారనితెలిపారు. చంద్రబాబునాయుడునిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో





కుటుంబ సభ్యులతో కలసి కోట్లాది మంది తెలుగు ప్రజల మధ్య మరెన్నో పుట్టినరోజువేడుకలు సంతోషంగా జరుపుకోవాలని ,ఈ రాష్ట్రాన్ని అభివృద్ధిలోఅగ్రభాగాన నిలపాలని ఆ భగవంతున్ని కోరుకొంటున్నాను.రాష్ట్రంఅభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్న కోట్లాది మంది తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలలు కన్న స్వర్ణాంధ్ర ఏపి 2047 విజన్ సాకారం కావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబు ప్రత్యేక కృషితోనే మడకశిర అభివృద్ధి

– టీడీపీలో ఎలాంటి వర్గవిబేదాలకు తావులేదు – ప్రతి కార్యకర్త కూడా ఎమ్మెల్యే రాజుకు అండగా నిలిచారు – మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న

**మడకశిర,ఏప్రిల్ 20,మనంన్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి ప్రత్యేక కృషితోనే మడకశిర నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని స్థానిక మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న తెలిపారు.మడకశిర పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ 2024లో జరిగిన సాధారణ ఎన్నికల్లో మడకశిర నుంచి టిడిపి అభ్యర్థిగా తొలి జాబితాలోనే తన పెద్దకుమారుడు డాక్టర్ సునీల్ కుమార్ కు పార్టీ అధ్యక్షులు చంద్రబాబు,ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబులు అభ్యర్తిగా ప్రకటించిన విషయం తెల్సిందేనన్నారు. అయినను ఆఖరి క్షణంలో సునీల్ కుమార్ కాదని ఎంఎస్ రాజుకు బి.పారం ఇవ్వడం జరిగిందన్నారు. ఏది ఏమైనను చంద్రబాబు బాబు,లోకేష్ బాబుల ఆదేశాలమేరకు ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి ఎంఎస్ రాజు గెలుపుకు నియోజకవర్గంలోని ప్రతి టిడిపి కార్యకర్త, నాయకులు సైనికుల పాటుపడ్డారన్నారు.మడకశిరలో ఎన్నటికీ కూడా టిడిపిలో వర్గ విభేదాలు లేవన్నారు.ఈ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిని గెలిపించుకోక పోతే,సిఎంగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయక పోతే మాత్రం తమకు కష్టాలు,ఇబ్బందులు తప్పవని భావించిన ప్రతి తెలుగు తమ్ముళ్లు ఎంఎస్ రాజు గెలుపుకు శ్రమించడం జరిగిందన్నారు.అయినను ఎమ్మెల్యే రాజు కు ఎవరు సలహాలు ఇచ్చారో కానీ పలువురు నాయకులను, కార్యకర్తలను పక్కనపెట్టి పార్టీ కార్యక్రమాలకు దూరం చేయడం దురదృష్టకరమ్మన్నారు. మడక శిర టిడిపిలో ప్రస్తుతం చోటు చేసుకున్న సంఘటనలుపట్ల పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి వివరించడం జరిగిందన్నారు. స్పందించిన సిఎం చంద్రబాబు,మంత్రి లోకేష్ బాబులు ప్రత్యేక చొరవతో ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్యే తమ వర్గంతో త్వరలోనే పార్టీ అధిష్టానం సమావేశపర్చడానికి చర్యలు తీసుకుంటుందని మాజీ ఎమ్మెల్యే ఈరన్న వివరించారు.తద్వారా ఎమ్మెల్యే రాజుతో మనమందరం కలసి ఐక్యమత్యంతో పార్టీ మరింత బలోపేతనికి పాటుపడుతూ మడకశిర నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ద్యేయంగా మనమందరం సమన్వయంతో తమవంతు బాధ్యతగా కృషి చే స్తామని ఈరన్న స్పష్టం చేసారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశ్వర్థరామప్ప,ఆదినారాయణ,మున్సిపల్ మాజీ చైర్మన్ ప్రకాష్,తాలూకా రైతు అధ్యక్షులు రాజ్ గోపాల్,యువనాయకుడు పత్తికుంట నరేష్,తులసిదామవృద్ధాశ్రమంనిర్వాహకుడుశివరామకృష్ణ,నాయకులు ఈశ్వరప్ప,శ్రీనివాస్,పరమేశ్వర తదితరులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.



# మహిళలకు ఎన్డీఏ ప్రభుత్వం పెద్దపీట వేసింది

## వామ్ చైర్మన్ ఉర బాబురావు – ధర్మవరం మార్కెట్ యార్డు ఛైర్పర్సన్ అరుణశ్రీకి ఘన సన్మానం




**ధర్మవరం ఏప్రిల్ 20 మనంన్యూస్** : ఆంధ్రప్రదేశ్లో ఎన్డీఏ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర (వామ్) చైర్మన్ ఉర బాబురావు, ఎమ్మెల్సీ బొగ్గరపు దయానందలు పేర్కొన్నారు. ఆదివారం హైదరాబాద్ బేగంపేట మంజీరా హాలులో ధర్మవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ అంబటి అరుణశ్రీని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నేతలు సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో తెలంగాణ కు చెందిన ఆర్యవైశ్య మహాసభ చైర్మెన్ ఊర బాబురావు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఆర్యవైశ్యలకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందజేస్తోందన్నారు. ఇందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్.డి.ఏ ప్రభుత్వం మహిళల సంక్షేమా నికి, అభివృద్ధికి పాటుపడుతోందన్నారు. సత్యసాయి జిల్లా ధర్మవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్పర్సన్ పదవిని ఆర్యవైశ్య మహిళా సంఘం నాయకురాలు అంబటి అరుణశ్రీకి కేటాయించడం ఆర్య వైశ్యులు గర్వం చదగ్గ విషయమన్నారు. కాగా ఈ అభినందన సభకు విచ్చేసిన తెలంగాణ ప్రముఖులందరూ అంబటి అరుణశ్రీ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా వాం బ్రేక్ ఫాస్ట్ టీం ఉపాధ్యక్షులు కొత్త వెంకటేశ్వరరావు తో పాటు బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు అంబటి సతీష్ లు అంబటి అరుణశ్రీకి శుభాకాంక్షలు తెలుపుతూ సత్కరించారు. ఈ సందర్భంగా అంబటి అరుణశ్రీ దంపతులుమాట్లాడుతూ ఎన్.డి.ఏ ప్రభుత్వం మనదేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తోం దన్నారు. బిజెపి పార్టీ అభివృద్ధికి,విజయానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు న్యాయం చేస్తోందన్నారు. ధర్మవరం మార్కెట్ యార్డ్ ను అభివృద్ధి బాటలో నడిపిస్తామని ఛైర్పర్సన్ అంబటి అరుణశ్రీ స్పష్టం చేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆర్యవైశ్య మహిళలు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.




# నవ్యాంధ్ర నిర్మాత, రాష్ట్ర అభివృద్ధి సాధకుడుకి జన్మదిన శుభాకాంక్షలు

## తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున



**బెలుగుప్ప ఏప్రిల్ 20 మనం న్యూస్** : ప్రపంచం గర్వించదగ్గ నాయకుడు, నవ్యాంధ్ర నిర్మాత, రాష్ట్ర అభివృద్ధికి దిక్సూచికుడు అయినటువంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి 75వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామంటూ టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్ నందు ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ భారత దేశంలో విజన్ ఉన్న నాయకుల్లో చంద్రబాబు నాయుడు ఒకరని ఆయన పేర్కొన్నారు. గత వైయస్సార్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీసిందని ఆయన తెలిపారు. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఆర్థికంగా నీలా దిక్కుకొనేందుకు కోసం దేశం నలుమూలల తిరిగి రాష్ట్రానికి పెట్టుబడులు రాబడుతున్నారన్నారు. గతంలో రాష్ట్రపతిగా పనిచేసిన అబ్దుల్ కలాం చంద్రబాబు నాయుడుని ఒక మేధావిగా, విజన్ ఉన్న నాయకుడిగా గుర్తించారని ఆయన తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఇలాంటి వారితోనే సాధ్యమని గతంలో ఆయన అన్నారు. అదేవిధంగా మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప మాట్లాడుతూ ప్రపంచంలో శక్తివంతమైన నాయకుడు, అత్యంత ఉన్నతమైన ఆలోచనలతో అభివృద్ధికి బాటలు వేసి అట్టడుగున్న ప్రజలకు అభివృద్ధి వరాల అందించి దేశంలోనే రాష్ట్రాన్ని ఉన్నత స్థానానికి తీసుకెళ్లగలిగిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని ఆయన తెలిపారు. అదేవిధంగా ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి మాట్లాడుతూ వెజినరీ లీడర్ మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని, అలాంటి వ్యక్తి సారథ్యంలో మనం అందరం పనిచేస్తుండడం మన అదృష్టమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా 75 వ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఎన్టీఆర్ విగ్రహం ముందు కే కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ప్రసాద్, గురువు ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బోయ దొడ్లో రుద్రయ్య, మండల కేంద్రంలో చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు అనిల్ స్వామి ,రామలింగ మండల ఎస్సీ సెల్ నాయకులు నడిమింటి తిప్పేస్వామి, అంగడి శ్రీరాములు ,బైనే నారాయణస్వామి వందలాది మంది తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు



**డి హిరేహాల్ ఏప్రిల్ 20 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆదివారం ఘనంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మండల కన్వీనర్ మాకాసి వెంకటేశులు నేతృత్వంలో గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి,యావత్ ఆంధ్రప్రదేశ్ ప్రజల జన హృదయుడు నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్ని సామాజిక వర్గాల ప్రజల పక్షపాతి అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక పరంగా, అభివృద్ధి లోను వెనుకబడిన రాష్ట్రాలను అభివృద్ధి చేస్తూ ప్రజల గుండెల్లో దేవుడై నిలిచి రాష్ట్ర అభివృద్ధిఅంటఏంటోచూపించగల జనహృ దయుడు చంద్రబాబు కే సాధ్యమని కొనియాడారు. ఈ మేరకు గర్భిణీ స్త్రీల ప్రసవాలు ఆ దేవుడి ఆశీస్సులతో సుఖంగా ప్రసవాలు జరగాలని పండంటి బిడ్డలకు జన్మనిచ్చి ఆ బిడ్డల భవిష్యత్తు కొరకై పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బెలగల్ బసవరాజ్, మారెన్న, మాకాసి బసవ మోకాసి నల్లయ్య, బోయ నాగ, జిలాన్, రాజు, జయరాం, రామకృష్ణ,గవిసిద్ద, రాజశేఖర్,భాష, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది గర్భిణీ స్త్రీలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మీనాక్షమ్మ సమ్మిళిత వికాస కేంద్రంలో చంద్రన్న జన్మదిన వేడుకలు

## అంధ విద్యార్థులతో కలసి కేకు కట్ చేసిన ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ

**అనంతపురం ఏప్రిల్ 20 మనం బ్యూరో :** అనంతపురం నవోదయ కాలనీలోని మీనాక్షమ్మ సమిలిత వికాస కేంద్రంలో ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మీనాక్షమ్మ సమిలిత వికాస కేంద్రంలోని అంధ విద్యార్థులను భగవంతుడు చిన్న చూపు చూసి నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి భవిష్యత్ పట్ల ప్రత్యేక కార్యా చరణతో ముందుకెళున్నారన్నారు. ఈ అంధ విద్యార్థులందరూ చక్కగా చదువుకొని భవి ష్యత్తులో మంచిఉద్యోగాలు సాధించాలని ఎంపీ అకాంక్షించారు. కార్యక్రమం అనంతరం విద్యా ర్థులతో కలిసి ఆయన కేక్ కట్ చేసారు. పిల్లలం దరికీ కూడా ఉచితంగా ఎంపీ అంబికా లక్ష్మీనారా యణతనసొంత ఖర్చులతో దుస్తులు అందజేశారు. అలాగే స్వీట్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో క్యాటరింగ్ రమణ ఈ సంస్థకు చేస్తున్న కృషిని ఎంపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అంధ విద్యార్థులు టైప్ చేసిన లిపిని, చదవడం చూసి వారినిఎంపీ అభినందించారు. కాగా వికాస కేంద్రం అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న దాతలను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అభినందించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు, జనరల్ సెక్రెటరీ శ్రీధర్ చౌదరి, టౌన్ బ్యాంక్ చైర్మన్ మురళి, నాయకులు బుగ్గయ్య చౌదరి,సుధాకర్ నాయుడు హాస్పిటల్ కమిటీ మెంబర్ నరసింహులు, రామలింగారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, లవ్ కుమార్ లతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు

## రోగులకు పాలు బ్రెడ్లు పంపిణీ – మండల టిడిపి నాయకులు



**అగళి,ఏప్రిల్ 20 మనంన్యూస్** : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆదివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకల సందర్భంగా మండల టిడిపి నాయకులు రోగులకు పాలు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, యావత్ ప్రపంచ దేశాలు, ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ ప్రజల జనహృదయుడు నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్ని సామాజిక వర్గాల ప్రజల పక్షపాతి అని అన్నారు. రాష్ట్రం ఆర్థిక పరంగా,అభివృద్ధి లోను వెనుకబడిన రాష్ట్రాలను అభివృద్ధి చేస్తూ ప్రజల గుండెల్లో దేవుడై నిలిచి రాష్ట్ర అభివృద్ధి అంటే ఏంటో చూపించగల జనహృదయుడు చంద్రబాబు కే సాధ్యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి చంద్రబాబు అభిమానులు ప్రభుత్వ ఆసుపత్రికి రోగులు,ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# దేశం నేత జకీవుల్లా ఆకస్మిక మరణం..

## జకీవుల్లా మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు..

## ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం ఏప్రిల్ 20 మనం న్యూస్ ప్రతినిధి** : అనంతపురం తెలుగుదేశం నేత మాజీ ఎంపీ సైపుల్లా కుమారుడు జకీఉల్లా ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలియగానే అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. నిన్నటి వరకు జకీఉల్లాతో కలిసే తాము అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నామన్నారు. ఇంతలోనే ఇంత ఘోరం జరుగుతుందని ఊహించలేదన్నారు. జకీఉల్లా ఆకస్మిక మృతికి తీవ్ర సంతాపాన్ని తెలిపారు. అనంతపురం అర్బన్ నియో జకవర్గంతో పాటు జిల్లా టీడీపీకి జకీవుల్లా చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆయన మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటన్నారు. జకీవుల్లో తనకు ఎప్పటి నుంచేతెలిసినప్పటికీఎన్నికలముందు నుంచి తమ స్నేహం బల పడిందన్నారు. ఎన్నికల్లోతనగెలుపుకోసంఆయనఎంతోకష్టపడ్డారన్నారు. అలాంటి నాయకుడు దూరమవుతారనితాను ఊహించలేదన్నారు. జకీవుల్లా తండ్రి సైపుల్లాతో పాటు ఆయనకుటుంబానికిఎమ్మెల్యేదగ్గుపాటితనప్రగాఢసానుభూతిని తెలియజేశారు.



# నేర ప్రవృత్తికి స్వస్తి పలకండి

రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన పోలీసులు



**పుట్టపర్తి ఏప్రిల్ 20 మనం న్యూస్** : జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఈరోజు పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.





# మండలంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



**పుట్టపర్తి ఏప్రిల్ 20 మనంన్యూస్ :** పుట్టపర్తి మండల పరిధిలోని పలు గ్రామాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదినాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర,మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదినం కేకును కోసి తెలుగుదేశం నాయకులకు కార్య కర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా తెలు గుదేశం నాయకులు సోమకోటి ఆదినారాయణ, శ్రీరామి రెడ్డి , పుల్లప్ప, కప్పల బండ సర్పంచ్ చిన్న పెద్దన్న , ఎంపీటీసీ లెక్కల గోపాల్ ముమ్మినేని వెంకటరాముడు పాల్గొన్నారు. అనంతరం పుట్టపర్తి తెలుగు యువత నాయకులు జయ ప్రకాష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై కేకు కోసి పంచిపెట్టారు. అనంతరం యనమల పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు, పండ్లు ,బ్రె డ్లు పంపిణీ చేశారు. కప్పల బండ గ్రామ సచివాలయం ముందు సర్పంచ్ చిన్న పెద్దన్న, లెక్కల గోపాల్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుజన్మదినాన్ని పురస్కరిం చుకొని ఆయన చిత్రపటం ముందు , కేకు కోసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు రిటైర్డ్ టీచర్ శివయ్య, మాజీ సర్పంచ్ ,కిలారి చంద్రశేఖర్, విశ్వనాథ్ ,ఎం చంద్రశేఖర్,



శ్రీనివాసులు, డీలర్ నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పెడపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి ఉంచి కేకు కోశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులుమురారి, బుగ్గపల్లి సుభాష్ , బొమ్మయ్య , రంగప్ప, మహేష్, హేమాద్రి సతీష్ , తదితరులు పాల్గొన్నారు. అంతేకాక మండలంలో పలుచోట్ల, సేవాకార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి, జనసేన, తెలుగుదేశం నాయకు సేవా కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డీఎస్సీ నోటిఫికేషన్ పట్ల ఎస్టియు హర్షం

**పుట్టపర్తి ఏప్రిల్ 20 మనంన్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో డీఎస్సీ నియామకల ద్వారా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల ఎస్టియు శ్రీ సత్యసాయి జిల్లా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కోనంకి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ డీఎస్సీ నియామకాల వల్ల వేలాదిమంది నిరుద్యోగులకు ఉపాధ్యాయులుగా అవకాశం లభిస్తుందని ,అలాగే పేద విద్యార్థులకు న్యాయం జరుగుతుందని, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలపడుతుందని హర్షం వ్యక్తం చేశారు .ఇదే స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు చేపట్టాలని కోరారు. ఇందుకోసం తీవ్రంగా కృషి చేసిన మానవనుల శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ ని ఎస్టియు నాయకులు అభినందించారు. డీఎస్సీ నియామకలపట్లహర్షంవ్యక్తంచేసినవారిలోజిల్లా కార్య దర్శులు సంపత్ కుమార్, వెంగం నాయుడు, రవిచంద్ర మూడుమండలాలఅధ్యక్షప్రధానకార్యదర్శులు శ్రీనివాసులు ,శివయ్య,శంకర్నారాయణ,సుధాకర్, కిష్టప్ప చెన్ననాయక్ జిల్లా కార్యదర్శి మల్లికార్జున ,శ్రీనివాసులు ,రమేష్ రామచంద్రరాజు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



# కమ్మల వాండ్లపల్లిలో గంగమ్మ జాతరలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి సవితమ్మ దంపతులు



**గోరంట్ల ఏప్రిల్ 20 మనంన్యూస్** : గోరంట్ల మండలం గౌనివారిపల్లి పంచాయతీ కమ్మల వాండ్లపల్లి గ్రామంలో గంగమ్మ తల్లి జాతర గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు మండల టిడిపి నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సవితమ్మ వెంకటేశ్వరరావునుఘనంగాసన్మానించారు.తదనంతరంవిందులో పాల్గొన్నారు.





# ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు




**పుట్టపర్తి ఏప్రిల్ 20 మనంన్యూస్** : పుట్టపర్తి అగ్నిమాపక కేంద్రం ఆధ్వ ర్యంలో గత వారం రోజులు నుండి నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాలు నేటితో ముగిసినట్లు అగ్ని మాపక కేంద్ర సహాయ జిల్లా అధికారి నాగరాజు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ముగింపు సమావేశాన్ని పుట్టపర్తి అగ్నిమాపక కేంద్రంలో నిర్వహించారు. శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 14 నుంచి 20 తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలను విస్తృతంగా నిర్వహించామని, ఈ సందర్భంగా పట్టణాల్లోని పెట్రోల్ బంకులు, షాపింగ్ మాల్స్, కిరాణా కొట్టు, అపార్ట్మెంట్ సముదాయాల వద్ద అగ్ని ప్రమాదాలు, వంట గ్యాస్ లీకేజీ, తదితర ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా స్పందించాలి అగ్నిమాపక సిబ్బంది రాకనే అది ఉధృతం కాకుండా ఎలా అపాలనే అంశాల పైన ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా నలుమూలలలో వివిధ ప్రదేశాల్లో ప్రత్యేక కార్యక్రమాలు, ప్రదర్శనలు, అవగాహన ర్యాలీలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ వారోత్సవాల చివరి రోజైనా ఆదివారం పుట్టపర్తి అగ్నిమాపక కేంద్రంలో, ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీ టి. హేమంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు అగ్ని ప్రమా దాల నివారణ, జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవలసిన చర్యలపై విలువైన సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలోస్థానిక ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మధ్య ఫైర్ సిబ్బంది నిర్వహించిన అగ్ని నివారణ ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్లు ప్రజల్లో భద్రతపై అవగాహన కలిగించాయి.ఈ సందర్భంగా జిల్లా ఫైర్ అధికారులు ప్రజలకు ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అగ్ని ప్రమాదాల సందర్భంలో 101 నంబర్ కు వెంటనే సమాచారంఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి నాగరాజు నాయక్ అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుంటి తిప్పయ్య కుటుంబానికి భూమి వెనక్కి ఇవ్వాలి

- జాతీయ ఎస్సీ కమిషన్ జోక్యం చేసుకొని చిన్న మల్లప్ప కుటుంబానికి భూమి ఇప్పించాలి - ల్యాండ్ సీలింగ్ భూమి తిరిగి లాక్కోవడం అన్యాయం

- లబ్ధిదారులను ఇబ్బంది పెడుతున్న శంకర్ గౌడ్ పై చర్యలు తీసుకోవాలి - ఎమ్మార్పీఎస్ యూత్ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు

**అనంతపురం అగ్రికల్చర్ ఏప్రిల్ 20 మనంన్యూస్** : బ్రహ్మసముద్రం మండలం వెస్ట్ కోడి పల్లిలో ల్యాండ్ సీలింగ్ భూములను లబ్ధిదారులకు ఇవ్వకుండా 50 సంవత్సరాల నుంచి ఇబ్బంది పెడుతున్న భూస్వామి నాగభూషణం గౌడ్ కుమారుడు శంకర్ గౌడ్ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ యూత్ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు డిమాండ్ చేశారు. అదే గ్రామానికి చెందిన కుంటి తిప్పయ్యకు సర్వే నెంబర్ 218-3 లో 2.43 ఎకరాల భూమి ల్యాండ్ సీలింగ్ కింద నాగభూషణం గౌడ్ కు చెందిన మిగులు భూమి నుంచి ఇచ్చారు. అయితే లబ్ధిదారుల పేరుమీద రికార్డులు మాత్రం సృష్టించి భూమి అప్పగించలేదు. ఇదే విషయంపై ఈనెల 17వ తేదీ గురువారం వెస్ట్ కోడి పల్లి గ్రామానికి చెందిన ల్యాండ్ సీలింగ్లో భూమి పొందిన లబ్ధిదారుడు చిన్న మల్లప్ప జిల్లా అధికారుల దృష్టికి తెచ్చాడు. చిన్న మల్లప్ప విషయం విచారణలో ఉండగానే నాగభూషణం గౌడ్ కుమారుడు శంకర్ గౌడ్ చేసిన అన్యాయం మరొకటి వెలుగులోకి వచ్చింది. ఈ భూస్వాముల భూమిలో ల్యాండ్ సీలింగ్ కింద అదే గ్రామానికి చెందిన కుంటి తిప్పయ్య అనే లబ్ధిదారుడికి సర్వేనెంబర్ 218-3 లో 2.43 ఎకరాల భూమి ప్రభుత్వం కేటాయించింది. అయితే నాగభూషణం గౌడ్ కుమారుడు శంకర్ గౌడ్ ఆ భూమిని కుంటి తిప్పయ్యకు ఇవ్వకుండా కుంటి తిప్పయ్య మరణానంతరం తిరిగి శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులైన శశికళ పేరు మీద రికార్డుల్లో మార్పులు చేయించడం గమనించాల్సిన విషయమని ఎమ్మార్పీఎస్ యూత్ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు అన్నారు. అధికారులు దీనిపై పూర్తిగా విచారణ చేయాలని నాగరాజు కోరారు. భూమిని తిరిగి శంకర్ గౌడ్ కుటుంబ సభ్యుల పేర్ల మీదికి మార్చే క్రమంలో నకిలీ పత్రాలు ఏవైనా సృష్టించి ఉంటే, గుర్తించి శంకర్ గౌడ్ పై చర్యలు తీసుకోవాలని నాగరాజు ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# 10మంది పేకాట జూదరులు అరెస్ట్

- రూ 72,880 నగదు స్వాధీనం



**రొళ్ల,ఏప్రిల్ 20,మనంన్యూస్:** రొళ్ల మండలం,చర్లోపల్లి గ్రామ పొలిమేరలో జూదం ఆడుతున్నారన్న సమాచారం అందుకున్న రొళ్ల ఎస్ఐ కె.వీరాంజనేయులు,మడకశిర రూరల్ సీఐ రాజ్ కుమార్ లు తమ పోలీసు సిబ్బందితో కలసి ఆదివారం జూద కేంద్రంపై దాడులు నిర్వహించగా 10మంది జూదరులను పట్టుకుని వారి వద్దనుంచి రూ 72,880 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ,సీఐ లు తెలిపారు.రొళ్ల పోలీసు స్టేషన్లో వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న,పెనుకొండ డిఎస్పీ నరసింగరావు ఆదేశాల మేరకు మడకశిర సర్కిల్ లో అసాంఘిక కార్యకలా పాలు నిర్మూలనకు గట్ట చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.కావున ఎక్కడైనా, ఎవరైనా పేకాట,మట్కా,కర్నాటక అక్రమ మద్యం అమ్మకాలు, అనుమతులు లేకుండా ఇసుక రవాణా తదితర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతుంటే వెంటనే పక్క సమాచారంతో పోలీసులకు తెలియజేయాల్సిందిగా వారు కోరారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**గుడిబండ,ఏప్రిల్ 20,మనంన్యూస్:** మండలకేంద్రమైన గుడిబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న 1998,99 సంవత్సరం బ్యాచ్ పూర్వపు విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్నిఘనంగాజరుపకున్నారు.ఈసందర్భంగాపాటశాలలోఆనాటి జ్ఞాపకాలనుచదివిన అంశాలను వారు గుర్తుచేస్తున్నారు. ఉపాధ్యాయులు నేర్పిన విద్య విజ్ఞత అంశాలతోనే ఈనాడు ఉన్నత స్థానాల్లో ఉన్నామని విద్యార్థులు గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో షామీరా,శైలజ,రుక్షాన, వేంకటాద్రి, ఉమేష్, రమేష్, కల్పన, సౌమ్య, శ్రీదేవి,మమత, జ్యోతి,మంజుల,శారద పాల్గొన్నారు.



# పలువురు బీజేపీలోకి చేరిక

**కణేకల్ ఏప్రిల్ 20 మనంన్యూస్ :** బీజేపీ పార్టీ జిల్లా పార్టీ కార్యాలయం లోఆపార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్,జిల్లా మాజీ అధ్యక్షులు సంధిరెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జింకా వసుంధర దేవి, రాయదుర్గం అసెంబ్లీ కన్వీనర్ కె. హీరోజీరావు, మండల అధ్యక్షులు కురుబ తిప్పేస్వామీ, ఆధ్వర్యంలో ఆదివారం మండలం లోని బ్రహ్మసముద్రం గ్రామానికి చెందిన కురుబ నాగరాజు, తన కుమారుడు పోతు రెడ్డి, బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామానికి చెందిన పెద్ద హనుమంతప్ప కాసాయి కండువా (భారతీయ జనతా పార్టీ )కప్పుకుని పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో వారికీ కండువా కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ లోకి చేరడం చాలా ఆనందం గా ఉందని, పార్టీ నిబంధనలకు కట్టుబడి ఉండి జిల్లా, మండలంలో పార్టీ ని మరింత బలపరుస్థామని అన్నారు.ఈ కార్యక్రమం లో కణేకల్ మండల మాజీ కన్వీనర్ మల్లయ్య చౌదరి,బిజెవైఎం జిల్లా వైస్ అధ్యక్షులు యు.మేఘనాథ్, బీజేవైఎం మండల అధ్యక్షులు కె.తిప్పరెడ్డి,సీనియర్ నాయకులు మీసాల రవి కుమార్,కె.అరుణమ్మ బ్రహ్మసముద్రం), జి.ఎర్రిస్వామి రెడ్డి,మాల్యం నాగరాజు గౌడ్,బోయ పెన్నప్ప,ఎం.వన్నూరుస్వామి,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

- కార్యకర్తలకు అండగా మండల నాయకత్వం - పలువురు కార్యకర్తలకు ఆర్థిక సహాయం అందజేసిన కన్వీనర్





**చిలమత్తూరు, ఏప్రిల్ 20, మనంన్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు మండల కేంద్రములో పార్టీ కన్వీనర్ రంగారెడ్డి ఆధ్వర్యములో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి మండల వ్యాప్తంగా టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి దూరదృష్టి వల్లనే రాష్ట్రము అభివృద్ధి బాటలోపయనిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు చేశారు. అనంతరం వృద్దులకు, పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బేకరీ గంగాధర్, కొడికొండ బాలాజీ,



సోమగట్ట తిప్పారెడ్డి, అశ్వర్థప్ప, నందీశప్ప, శ్రీదేవి, సూర్యనారాయణ ప్రవీణ్ కుమార్, మళ్ళిరెడ్డి, విజయ్, గౌరీశంకర్, రఘు రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక సహాయం :మండల పరిధిలోని శెట్టిపల్లి పంచాయతీ, పెద్దన పల్లిలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త వడ్డి విజయ్ భార్య రత్నమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల కన్వీనర్ రంగారెడ్డి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీ తరఫున రూ.6,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. వారి వెంట మాజీ ఎంపీటీసీలు ప్రవీణ్ కుమార్, సూర్యనారాయణ, రాజశేఖరరెడ్డి, నారాయణ స్వామి, ఆదినారాయణలు ఉన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఎగువ తుమ్మలకుంట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త పి.ఆదినారాయణను పార్టీ నేతలు పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు.కన్వీనర్ రంగారెడ్డి 10,116 రూపాయలు, మాజీ సర్పంచ్ అశ్వర్థప్ప 5,016 రూపాయలు వైద్యఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, నందీషప్ప, శ్రీరామ్, ప్రవీణ్ కుమార్, రఘు, మురళి, రఫీక్, నారాయణస్వామి, విజయ్‌లతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.



## వృద్ధాశ్రమము లో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు




**బెలుగుప్ప ఏప్రిల్ 20 మనం న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన స్థానిక మాజీ సర్పంచ్ వన్నూరు స్వామి మరియు మండల మాజీ ఎంపీపీ లింగమ్మ కుమారుడు బెలుగుప్ప తెలుగు యూవత అధ్యక్షుడు బోయవిజయ్ కుమార్ బళ్లారి గాంధీనగర్ లోని సూర్య వృద్ధాశ్రమంలో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వేడుకలను నిర్వహించు కున్నారు. వృద్ధాశ్రమంలో ఉన్న 35 మంది వృద్ధులు,వికలాంగులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు వృద్ధాశ్రమంలోని వృద్ధులు చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఉండాలని దీవించదం జరిగిందన్నారు

## సడ్లపల్లిలో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**హిందూపురం ఏప్రిల్ 20 (మనంన్యూస్):** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు జన్మ దినం వేడుకలు ఆదివారం హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని13వవార్డులోకౌన్సిలర్ సునీతవెంకటేశ్వరరెడ్డి నేతృత్వంలో ఘనంగా జరుపుకొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీడీపీ సీనియర్ నేత నాగరాజు హాజరయ్యారు.నాయకులు సిఎంకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ భారీ జనసముదాయం మధ్యన కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొన్నారు.వార్డు ప్రజలకు అల్పాహారం పంపిణీ చేయడం జరిగింది. భవిష్యత్ రంగాలపై ద్రుష్టి సారించి ఏపీ అభివృద్ధికి అవిశ్రాంతంగా పని చేయుచున్న చంద్రబాబు నాయుడుకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యకరమైన జీవితం ప్రసాదించాలని 13 వ వార్డు ప్రజలు ప్రార్థించారు.ఈ కార్యక్రమములో నాగరాజు, స్థానిక కౌన్సిలర్ సునీత వెంకటేశ్వర రెడ్డి, లింగారెడ్డి దంపతులతో పాటు భారీ ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు



## టిడిపి నాయకులు రాజగోపాల్ రావు మృతికి సంతాపం తెలిపిన రాష్ట్ర మంత్రి సవితమ్మ



**గోరంట్ల ఏప్రిల్ 20 మనంన్యూస్ :** గోరంట్ల పంచాయతీ పరిధిలోని గుమ్మయిగారిపల్లికి చెందిన తెలుగుదేశం నాయకులు రాజగోపాల్ రావు శనివారం అకస్మాత్తుగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి సవితమ్మమృతుడురాజగోపాల్‌రావుఇంటికివెళ్లికుటుంబసభ్యులను పరామర్శించిఓదార్చి,రాజగోపాల్‌రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## చంద్రబాబు ఆశయ సాధనకు కృషి చేద్దాం

**ఆత్మకూరు ఏప్రిల్ 20 మనంన్యూస్ :** చంద్రబాబు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టిడిపి నాయకులు తెలిపారు ఆదివారం మండల కేంద్రంలోని ప్రధాన సర్కిల్ వద్ద టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగాకేక్ కట్ చేసి స్వీట్లు పంచుతూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భానుకోటి పోతున్న వెంకటనారాయణ రాష్ట్రనాయిబ్రాహ్మణసాధికారిక కమిటీ సభ్యులు మంగళ ఆనంద్ హనుమంత రాయుడు చికెన్ వలి జగదీష్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



# భవాని నగర్‌లో ఘనంగా నారాచంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

## ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపి అంబిక



**అనంతపురం ఏప్రిల్ 20 మనం న్యూస్ :** అనంతపురం నగరంలోని 101 డివిజన్ భవాని నగర్ రాణి నగర్ లలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ హాజరయ్యాడు. అందుకే వచ్చిన నారాయణ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకను నాయకులతో, కార్యకర్తలతో ఆనందంగా పంచుకున్నాడు. నారా చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో వంద సంవత్సరాలు జీవించాలని, ఆయన ఆలోచనలు , ఆయన విధానాలే రాష్ట్రాన్ని కాపాడుతున్నాయని, ఆయన ఆలోచనలు ముందు తరాలకు చాలా అవసరమని ఆయన సాధించిన ఘనత ఈ దేశంలో ఏ ముఖ్యమంత్రి సాధించలేరని ఎంపీ అంబికా కొనియాడారు. తెలుగుదేశం నాయకులకు, కార్యకర్తలకు ఆయన ఎంతో ఆత్మస్థైర్యాన్ని నింపాడు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి గుర్రం నాగభూషణ, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు



సాకే వెంకటేష్, మైనార్టీ నాయకులు బాబావలి, మదర్‌మోర్‌భాషమహిళానాయ కురాళ్ళు రమాదేవి, వనజమ్మ,భార్గవి,వాసంతి,మానస,ప్రణీత, మాధవి, దివ్య,రూప,శివ,ప్రసాద్,సాయి,భగవత్ తదితరుల తోపాటు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# పార్టీ బలోపేతానికి కృషి చేయండి

## వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

## అనంతను కలసిన వైసిపి పంచాయతీ రాజ్ విభాగం కార్యదర్శి కిరణ్



**అనంతపురం, ఏప్రిల్ 20బీ మనం న్యూస్ ప్రతినిధి :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శి గా నియమితులైన కిరణ్ కుమార్ కు వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. ఆదివారం పెద్ద ఎత్తున యువకులతో వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని కిరణ్ కుమార్ కలిసి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వైయస్సార్ సీపీ కార్యకర్తల పై కక్ష్యపూరితంగా వ్యవహరిస్తోందన్నారు.కూటమి నేతలు సాగిస్తున్న అరాచక పాలన గురించి ప్రజల్లోకి తీసుకెళ్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు..పార్టీలోకష్టపడినప్రతిఒక్కరికిగుర్తింపు తప్పకుండా లభించగలదన్నారు.


# అనుమానస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి



**బొమ్మనహాల్ ఏప్రిల్ 20 మనంన్యూస్ :** మండలకేంద్రంసమీపాన, హరే సముద్రం గ్రామ రెవిన్యూ పరిధిలో గల జిందాల్ కర్మాగారం గోడ పక్కన ఓ యువకుడి శవం లభ్యం అయిందని స్థానిక ఎస్సై నభి రసూల్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు.మృతుడి సోదరుడు గణేష్ భూయాన్ ఇచ్చిన పిర్యాదు మేరకు స్థానిక ఎస్సై తన సిబ్బంది తో కలిసి విచారణ చేపట్టగా ప్రాథమిక విచారణ లో మృతి చెందిన వ్యక్తికి విపరీతమైన మద్యం సేవించే అలవాటు ఉండేదని, అతడు ఈ నెల 14 వ తేదీన వచ్చిన జీతముతో విపరీతంగా మద్యం తాగి గత మూడు రోజుల నుండి పనికి రాకుండా ఎక్కడికి వెళ్లినా డోనని తెలిసినదని తెలిపారు.మృతుడి పేరు అభిషేక్ భూయాన్ (వయస్సు 36 ) తండ్రి బద్రి భూయాన్, కర్మహి గ్రామం, ఛత్ర జిల్లా, ఝూర?ండ్ రాష్ట్రనికి చెందిన వ్యక్తిగా తెలిసింది.తమ్ముడు పిర్యాదు మేరకు హను మానస్పద కేసు నమోదు చేసి విచారణ చేపట్టి మృతికి మృతుడి భౌతికయాన్ని పోస్టుమార్టం నిమిత్తం బళ్లారి విమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# బండారు వారి వివాహానికి హాజరైన ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం ఏప్రిల్ 20 మనంన్యూస్ :** అనంతపురం పట్టణంలో ఆది వారంకమ్మ భవనం నందు బండారు బాల వెంకటేశ్ కుమారుని వివాహము ఘనంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి అనంతపురం పార్లమెంటు సభ్యుడుఅంబికాలక్ష్మీనారాయణహాజరైనూతనవధూవరులను ఆశీర్వదించాడు. ఎంపీతోపాటుబందుకా రాజా ఇతర తెలుగుదేశం నాయకులు హాజరయ్యారు.



# అనంతలో హీరోయిన్ సుమయ రెడ్డి సందడి



**అనంతపురం,ఏప్రిల్ 20 మనంన్యూస్ :**'డియర్ ఉమ' సినిమా హీరోయిన్, నిర్మాత సుమయ రెడ్డి అనంతపురం నగరంలో సందడి చేశారు. డియర్ ఉమ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఆమె నగరంలోని గంగా గౌరి కాంప్లెక్స్ లో డియర్ ఉమ సినిమాను తిలకించారు. అనంతరం సుమయ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తాను పుట్టి పెరిగిన ఊర్లో..తన సినిమా ప్రమోషన్స్ కోసం రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. సినిమా ఘనవిజయం సాధించిందని ఆమె పేర్కొన్నారు. నేటి సమాజంలో ఉచిత విద్యా వైద్యం అన్నది.. ఒక నినాదంగా మారింది తప్పా.. ఆచరణలో మాత్రం పాలకులు ఆమడ దూరంలో ఉన్నారని చెప్పారు. విద్యా వైద్యం ఉచితంగా ఎలా అందించవచ్చో అనే అంశాన్ని సినిమాలో చూపించామని సుమయ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సినిమా సిబ్బంది, థియేటర్ యాజమాన్యం పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ సైఫుల్లాను పరామర్శించిన అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 20 మనంన్యూస్ :** మాజీ రాజ్యసభ సభ్యులు కేఎం సైఫుల్లాను వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంతవెంకటరామిరెడ్డి పరామర్శించారు. సైఫుల్లా కుమారుడు కేఎం జక్కీవుల్లా గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలియడంతో సైఫుల్లా ఇంటికి వెళ్లిన అనంత.. ఆయన్ను ఓదార్చారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా అనంతపురం నగరంలో జక్కీవుల్లా



చేపట్టిన సేవా కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. ఓ మంచి వ్యక్తిని కోల్పోయామని ఆవేదన చెందారు. పేదలకు సాయం అందించే విషయంలో జక్కీవుల్లా ముందుండేవారని తెలిపారు. కేఎం సైఫుల్లా కుమారుడు రహంతుల్లా చిన్న వయసులోనే మృతి చెందారని, ఇప్పుడు మరో కుమారుడు జక్కీవుల్లా దూరం కావడం బాధాకరమన్నారు. మనోధైర్యం కోల్పోవద్దని సైఫుల్లాకు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు.

# బాలా వారి పెళ్లికి హాజరైన ఎంపీ అంబిక

**అనంతపురం ఏప్రిల్ 20 మనంన్యూస్ :** అనంతపురం పట్టణంలోని అరవింద్‌నగర్‌శ్రీ సత్య సాయి కళ్యాణ మండపం నందు బాల నరసింహులు కుమారుని వివాహము ఆదివారం జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ హాజరయ్యాడు. నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశాడు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపి అంబిక

**అనంతపురం ఏప్రిల్ 20 మనంన్యూస్ :** అనంతపురం పట్టణంలోని రాం నగర్‌శ్రీ షిరిడిసాయి కమ్యూనిటీ హాల్ నందు ఆదివారం పెద్దలక్ష్మయ్య కుమారునివివాహంజరిగింది. ఈవివాహమహోత్సవానికిఅనంతపురం పార్లమెం టు సభ్యుడుఅంబికాలక్ష్మీనారాయణహాజరైనూతనవధూవరులను ఆశీర్వదించాడు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

**అనంతపురం, ఏప్రిల్ 20, మనంన్యూస్ :** ఆర్ట్స్ కళాశాలలో కామర్స్ విభాగంలో 2010-13 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. ఆదివారం ఆర్ట్స్ కళాశాలలోని కామర్స్ డిపార్ట్మెంట్ సెమినార్ హాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపల్ మురళీధర్, కామర్స్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి శ్రీరాములు నాయక్, ఉపాధ్యాయులు, మల్లికార్జున, కృష్ణయ్య, లోక్ నాథ్ రెడ్డి, ప్రభాకర్, శ్వేత, జనార్ధన్ రెడ్డి, నరసింహారెడ్డి పాల్గొన్నారు. కళాశాలలో ఆనాటి జ్ఞాపకాలను చదివిన అంశాలను గుర్తుచేస్తున్నారు ఉపాధ్యాయులు నేర్పిన విద్య విజ్ఞత అంశాలతోనే ఈనాడు ఉన్నత స్థానాల్లో ఉన్నామని విద్యార్థులు గుర్తు చేసుకున్నారు. అనంతరం గురువులను, పూర్వ విద్యార్థులు సన్మానించి జ్ఞాపికలు అందించారు. సందడిగా పూర్వ విద్యార్థులు సినిమా పాటలకుడాన్సులు చేశారు.. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ నాయక్, రాఘవేంద్ర, శ్రీ రెడ్డి, అశోక్, ప్రకాష్, సునీల్, భార్గవి, పల్లవి, సంధ్య పాల్గొన్నారు.



# నెల బాణం సందర్భంగా చౌడేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు

– అమ్మవారి ఉత్సవ విగ్రహం ఊరేగింపు

– ఊరేగింపులో పాల్గొన్న ఆలయ ధర్మకర్త డిసి. ఈశ్వరయ్య



**సోమందేపల్లి టౌన్ ఏప్రిల్ 20 మనంన్యూస్** : సోమందేపల్లి మండల కేంద్రంలో వెలసిన పురాతన దేవాలయం భక్తుల కొంగుబంగారమై విరాజిల్లు శ్రీ చౌడేశ్వరి మాత ఉత్సవ విగ్రహన్ని మండల కేంద్రంలో ఊరేగించారు.ఉగాది పండుగ ముగిసి నెల ఐన సందర్భంగా ఆదివారం నెల బాణం నిర్వహించారు.ఇందులో భాగంగా చౌడేశ్వరి అమ్మవారి గుడి ఆలయ కమిటి అద్యక్షులు,మాస్టర్ వీవర్ డిసి ఈశ్వరయ్య సమక్షంలో అమ్మవారి ఉత్సవ విగ్రహన్నిసోమందేపల్లిపురవీధుల్లో ఊరేగించారు.ఇందిరానగర్ లో అమ్మవారి విగ్రహన్నియువత,ముఖ్యంగామహిళలుఅమ్మవారికిప్రత్యేక ప్రజలు నిర్వహించి స్వాగతించారు.తేదేపా యువ నాయకుడు గట్టు మహేంద్ర అమ్మవారి ఉత్సవ విగ్రహనికి పూజలు చేసిఅమ్మవారి తీర్థప్రసాదాలు భక్తులకు అందించారు. కార్యక్రమంలోబీరేకేశవ,బీరే మారుతి, గట్టా మహేంద్ర, నరసింహులు, శివ కుమార్,మూర్తి,అమర్నాథ్,శ్రీనాథ్,ఈశ్వర్,కొప్పులసురేష్,వెంకటేష్, దామోదర్,చిన్న,శేషుజయరాములు,మంజునాథ్,గిరి,చిన్న,జగదీష్ పాల్గోన్నారు...

## నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు



**సింగనమల ఏప్రిల్ 20 మనంన్యూస్** : సింగనమల మండలం నాయనవారిపల్లె గ్రామంలో నారా చంద్రబాబు నాయుడుకి 75వ జన్మదిన వేడుకలు సింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణ్ శ్రీ ఆదేశానుసారం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గుత్తా ఆదినారాయణ మాట్లాడుతూ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేసి, తెలుగు రాష్ట్రాలు సస్యశ్యామలం కావడానికి కృషి చేసిన అపర భగీరథుడునారాచంద్రబాబు జన్మదినం సందర్భంగా కార్యకర్తలు, నాయకులు కేక్ కట్ చేసి అధినేతకు శుభాకాంక్షలు తెలిపి అలుపెరుగని పోరాటంతో నిత్యంజనం కోసం, రేపటి భవిత కోసం పరితపించే నాయకుడు చంద్రబాబు. రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న, నాయకుడు చంద్రబాబు ఆయన పాలనతోనే రాష్ట్రంలోఅభివృద్ధి,సంక్షేమం అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుర్రం లక్ష్మీనారాయణ సన్న ఆది బాయినేని ప్రసాద్ నాయుడు బాయినేని నరసింహులు గుర్రం రామ్మోహన్ జి పుల్లయ్య బాలసుభద్ర నాయుడు రామానాయుడు మండ్ల రాజు బోయ లక్ష్మీనారాయణ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# నేడు రాప్తాడులో పిజిఆర్ఎస్ సద్వినియోగం చేసుకోండి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, కలెక్టరేట్ ఏప్రిల్ 20 మనంన్యూస్** : రాప్తాడులో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నేడు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రాప్తాడు మండల పరిధిలోని ప్రసన్నాయనపల్లి గ్రామం వద్దనున్న ఆర్.జె.సి కల్యాణ మండపంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాల న్నారు. రిపీటెడ్ అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును మరియు పాత రసీదును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రాప్తాడు మండల ప్రజలు ప్రత్యేక పిజిఆర్ఎస్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నారావారిపల్లిలో పుట్టి చరిత్రలో నిలిచిపోయిన సీఎం చంద్రబాబుకి జయంతి శుభాకాంక్షలు

– కార్యకర్తగా కష్టపడి పార్టీకి ఎన్నో సేవలు – ప్రజా సమస్యలపై కంటికి కునుకు లేకుండా పనిచేస్తున్న నాయకుడు...

– చరిత్రలో నిలిచిపోయే నాయకుడు నారా చంద్రబాబు నాయుడు – ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు ఏప్రిల్ 20 మనంన్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని పాత బస్టాండు పోలేరమ్మ గుడి వద్ద నుండి మున్సిపల్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో ముఖ్య అతిథులు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుమ్మనూరు నారాయణస్వామి,గుమ్మనూరు శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం పెద్ద ఎత్తున పాల్గొన్న టీడీపీ కార్యకర్తలు, నాయకులు మధ్యన కేక్ కట్ చేసి ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణం కనిపిస్తుంది అని ఎందుకంటే మన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ తర్వాత మళ్ళీ పార్టీ ని ఆ స్థాయి లో నిలబెట్టి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పని చేసే నాయకుడు మన చంద్రబాబు నాయుడు అని అన్నారు.రాష్ట్ర ప్రజలకోసం అహర్నిశలు కష్టపడి పని చేసి రాష్ట్ర పరిస్థితి మళ్ళీ గాడిలో పెట్టాలని తపిస్తున్న వ్యక్తి చంద్రబాబు అని తెలిపారు. ఈరోజు చాలా సంతోషకర రోజు అని ఆయనపుట్టినరోజువేడుకలులోపాల్గొనడం పూర్వ జన్మ సుకృతం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ, మండల కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..



# మండల వ్యాప్తంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

– అంబేద్కర్ సర్కిల్లో కేక్ కట్ చేసిన టీడీపీ నేతలు,కార్యకర్తలు – భారీగా హాజరైన తెలుగు తమ్ముళ్లు, మహిళలు





**తనకల్లు,ఏప్రిల్ 20(మనం న్యూస్):** మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ కూడలిలోని అంబేద్కర్ సర్కిల్లో ప్రజా నేత ఎందరికో స్ఫూర్తిదాత తెలుగు దేశం పార్టీ అధినేత ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అందరం సీఎం సీబీఎన్ చిత్రపటంతో కూడిన కేకునుకార్యకర్తలుఅభిమానులసమక్షంలోకట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. అదేవిధంగా మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ లో హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ మెంబర్ సోంపాల్యం నాగభూషణ, నియోజకవర్గం రజక సంఘ సాధికారిక అధ్యక్షులు మీరాశి వేమనారాయణ ఆధ్వర్యంలో స్థానిక టిడిపి నేతలు కార్యకర్తలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. టిడిపి నేతలు మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక మేధస్సు కలిగిన రేపటి తరానికి మార్గదర్శకునిగా పేరొ%శీ%దిన నవ్యాంధ్ర రథసారధిగా ప్రజలందరికీ సేవలు అందిస్తున్న శ్రీ నారా చంద్ర బాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, క్రమశిక్షణతో పాటు, బడుగు బలహీన వర్గాల కోసం ఆనాటిస్వర్గీయఎన్టీరామారావుస్థాపించినతెలుగుదేశంపార్టీని ఆ మహానుభావుని ఆశయాల కనుగుణంగా చరిత్రలో నిలిచిపోయే విధంగా 30 సంవత్సరాలుగా రాజకీయఅనుభవంతోఅనేకసంక్షేమకార్యక్రమాలతోప్రజలకు చేరువై పనిచేస్తూ ముందుకెళ్తున్నారనిమరిన్నిసంవత్సరాలుప్రజలకుసేవచేసిఆరోగ్యంగా ఉండాలని దేవుని కోరుకున్నట్లు దేశ సందర్భంగా నాయకులు కార్యకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు తోట సరోజమ్మ, మాజీ ఎంపీటీసీ మా భాష,బాలప్ప, సీనియర్ నాయకులు దేశాయి ప్రభాకర్ రెడ్డి, నాగేంద్ర ప్రసాద్, గుడుపల్లి రెడ్డప్ప రెడ్డి, ప్రతాప్ రెడ్డి, దస్తగిరి, ఫకీర్ సాబ్, ఓబులేసు, లక్ష్మీదేవి, రమణమ్మ, ఎస్సీ సంఘ నాయకులు చిన్నప్ప, చంద్రప్ప, బావన్న. కొక్కంటి క్రాస్ నాయకులు పులికంటి నరసింహులు, బాలసముద్రం సర్పంచ్ బుగిడే చంద్ర,పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ మొదటి విజేత అగళి క్రికెట్ క్లబ్ జట్టు

– రూ.50,వేలు నగదు బహుమతి ప్రధానం చేసిన ఎస్బిఐ ఉద్యోగి మంజునాథ్



**అగళి ఏప్రిల్ 20 మనం న్యూస్ :** బొమ్మసానిపల్లి టెన్నిస్ బాల్ క్రికెట్ లీగ్ సీజన్ వన్ మెగా టోర్నమెంట్ లో అగళి క్రికెట్ క్లబ్ జట్టు మొదటి విజేతగా నిలిచింది.ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు పురస్కరించుకొని రెండు రోజులు జరిగిన క్రికెట్ టోర్నమెంట్ లో ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో అగళి క్రికెట్ క్లబ్ జట్టు,ఉల్లెకెర బజరంగీ వారియర్స్ జట్టు పోటీపడ్డాయి.ఈ పోటీలో మొదటి బహుమతి అగళి క్రికెట్ క్లబ్ జట్టు సాధించారు. మొదటి బహుమతి సాధించిన వారికి టిడిపి యువ నాయకుడు ఎస్బిఐ ఉద్యోగి బొమ్మసానిపల్లి కురుబ మంజునాథ్ 50 వేల నగదు బహుమతి తో పాటు సీల్డ్ మెడల్ ట్రోఫీని ఆయన చేతుల మీదుగా అందించారు. రన్నర్స్ టీం ఉల్లేకెర బజరంగి వారియర్స్ జట్టుకు రెండవ బహుమతి బొమ్మసానిపల్లి గ్రామానికి చెందిన కురుబ హరీష్ మహేష్ చేతుల మీదుగా 30వేల రూపాయల నగదు బహుమతితో పాటు సీల్డ్ మెడల్స్ ట్రోఫీలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా మొదటి స్థానంలో గెలిచిన అగళి జట్టును స్టేట్ బ్యాంకు ఉద్యోగి మంజునాథ్ అభినందించారు.తదనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని పేర్కొన్నారు.వీరిని ఆదర్శంగా తీసుకొని మరింతమంది యువకులు ఇలాంటి మెగా టోర్నమెంట్లలో పాల్గొనాలన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న క్రీడాకారుల సౌకర్యార్థం మంచినీరు భోజన వసతి విజయ్ కుమార్, శ్యామియానా మైక్ సెట్ రఘు, క్రికెట్ కిట్లు నరసింహ రాజు, నిర్వాహకులుగా శ్రీనివాస్, హరీష్, సందీప్,పవన్,రంగా,వాసు,మాంతేష్, గోవర్ధన్, అధ్యక్షులుగా తిప్పేష్ఆరాధ్య,ధను తదితరులు ఉన్నారు.



## ఘనంగా సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు

### రాజీవ్ కాలనీ వృద్ధాశ్రమంలో పండ్లు బ్రెడ్లు పంపిణీ




**అనంతపురం ఏప్రిల్ 20 బ్యూరో మనంన్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం శుభ సందర్భంగా అనంతపురం మండలంరాజీవ్‌కాలనీపంచాయతీనేషనల్‌పార్క్‌సమీపాన ఉన్న వృద్ధాశ్రమంలో స్థానిక టిడిపి నాయకులు సీఎం చంద్రబాబు జన్మదిన శుభాకాంక్షలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ అన్న రాజప్ప హాజరై టిడిపి నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వృద్ధులు ఆరోగ్యంగా ఉండాలని పండ్లు బ్రెడ్లు అందజేసిసేవాగుణం చాటుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు 100 సంవత్సరాలు పాటు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవడానికి భగవంతుడు ఆశీస్సులు కలగాలని వృద్ధులు, టిడిపి శ్రేణులు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలోటిడిపి సీనియర్ నాయకులు , అవుకు హరి, లక్ష్మీనారాయణ రెడ్డి పోతులయ్య సాదిక్ వలి, జనసేన రహంతుల్లా, దాదాపీర్, చౌడయ్య , లింగమయ్య, అంగడి గోపాల్ ,ఆది, ధన ,మూర్తి ,శోభ , డిష్ గోపాల్,అవుకు నారాయణస్వామి, రామకృష్ణ, నాగరాజు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతికి ప్రవేశ పరీక్ష

### ప్రిన్సిపల్ జాఫర్



**అగళి, ఏప్రిల్ 20 మనం న్యూస్:** స్థానిక ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష 21 ఏప్రిల్ 2025 వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు జరుగుతాయని ప్రిన్సిపల్ జాఫర్ తెలిపారు. వాస్తవంగా ఆదివారం జరగాల్సిన ఈ ప్రవేశ పరీక్షలు ఈస్టర్ పర్వదినం కారణంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్పు చేసి నేడు సోమవారం నిర్వహించడం జరుగుతుంది. కావున నేడు విద్యార్థులు ఆదర్శ పాఠశాల వద్దకు ఉదయం 9 గంటలలోపు చేరుకోవాలి. పది గంటల తర్వాత పరీక్ష కేంద్రంలోని అనుమతించడం జరగదు. డిపార్ట్మెంటల్ అధికారిగా ఎంఈఓ 2 చంద్రశేఖర్ నాయుడు, చీఫ్ సూపరింటెండెంట్ గా నియమించబడ్డారు. 87 మంది విద్యార్థులు హాజరు కావలసిఉన్నది. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రవేశ పరీక్ష మార్పును గమనించగలరని కోరారు. పరీక్ష దృష్ట్యా పాఠశాల మధ్యాహ్నం జరుగును అని ప్రిన్సిపల్ ఎం జాఫర్ తెలిపారు.

## తోటి మిత్రునికి ఆర్థిక చేయూత

**బెలుగుప్ప ఏప్రిల్ 20 మనంన్యూస్:** తోటి మిత్రుడు అకాలంగా మృతి చెందడంతో ఆ మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు తోటి మిత్రులు . బెలుగుప్ప మండల కేంద్రానికి చెందిన హెచ్ ఎస్. సురేష్ ఈనెల 11 న అనంతపురం పట్టణం నందు ఓ బిల్డింగ్ లిఫ్ట్ ఏర్పాటు చేస్తూ అక్కడినుండి కిందపడి అనుకోని ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తోటి మిత్రులు 1994 – 95 పదవ తరగతి వరకు చదవడం తోటి మిత్రులు ఆ కుటుంబానికి ఆర్థిక చేయూత అందించడం జరిగింది. ఆదివారం సురేష్ స్వగృహం నాకు వెళ్లి అతని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సురేష్ తోటి మిత్రుడు సోమశేఖర్ తల్లి కి%జ% మండల కేంద్రం చెందిన అతని క్లాస్ టీచర్ అనంతమ్మ టీచర్ చేతుల మీదుగా పదవ తరగతి చదువుతున్న మిత్రులందరు కలసి 50 వేల రూపాయల నగదును అందించడం జరిగింది. అదేవిధంగా నిత్యవసర సరుకుల నిమిత్తం 3000 రూపాయలను సురేష్ స్రవంతి మరియు అమృత, లక్కీ కొడుకు విక్కీ లకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టైలర్ సిద్ధన్న కొడుకు మల్లికార్జున, సాక్షి విలేకరి అనిల్, సోడాల షాపు యజమాని శివ రుద్ర, వెల్డింగ్ షాప్ యజమాని అమర్నాథ్, హోటల్ నిర్వాకులు మహమ్మద్ రఫీ, నాగరాజు జక్కన్న గారి జయ రాములుపాల్గొన్నారు.



# ధర్మవరంలో ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



### – ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణి.. పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు

**ధర్మవరం ఏప్రిల్ 20 మనం న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను ఆదివారం పట్టణంలో తెలుగుదేశం శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఉదయమే స్థానిక లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో నారా చంద్రబాబు నాయుడు పేరు మీద ప్రత్యేక పూజలు అర్చనలు జరిపించారు. తదుపరి ప్రభుత్వ హాస్పటల్‌లో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణి చేశారు. అనంతరం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. తెలుగు దేశం పార్టీ ఆఫీసు, కదిరి గేట్, ప్రభుత్వ హాస్పిటల్ ప్రాంతాలలో పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏ.పి.సీడ్ కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, పట్టణ టి.డి.పి.అధ్యక్షులు పరిసే సుధాకర్, నాయకులు పురుషోత్తం గౌడ్,నాయకులు నీలయ్యగారి ఫణికుమార్, చింతలపల్లి మహేష్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప దార్శనికుడు చంద్రబాబు నాయుడని కొనియాడారు. ప్రజల సేవే ఆయనకు పరమాధిక్యమని పేర్కొన్నారు. పాలనలో పారదర్శకత, అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చే విధానాలే ఆయన లక్ష్యమన్నారు. చంద్రబాబు అనుభవం, విజన్‌తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందగలదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని అకాంక్షించారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అభివృద్ధే లేదు ఇంకెక్కడి స్వచ్ఛ ఆంధ్ర,తోడ్పాటు ఎవ్వరి కొరకు

- కార్యాయాలకే పరిమితమైన గ్రామసభలు,అడుగు బయటపెట్టనీ అధికారులు
- పడకేసిన పారిశుద్ధ్యం,చెత్త,చిత్తుపెపర్లతో స్తంభించి కదలని మురుగునీరు,
- లక్షలు పెట్టీ కట్టినా కాలువలు కుడా వృధా,మొద్దు నిద్రలో పంచాయితీ అధికారులు ?
- దోమలతో రోగాల బారిన పామిడి వాసులు. సుకనిద్రలో అధికారులు?







**పామిడి ఏప్రిల్ 20 మనంన్యూస్ :** స్థానిక పంచాయితీ పరిధిలో గల అన్ని మురుగు కాలువల్లో ఎక్కడ చూసినా పారిశ్యుద్ధం పడకేసింది మురుగు నీరు వెళ్లకుండా ప్లాస్టిక్ పేపర్లు చెత్తా చెదారం పేరుకుపోయాయి , రాష్ట్ర ముఖ్యమంత్రి మాత్రం స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ చేసి చూపించండి అంటూ అభివృద్ధికి తోడ్పాటు పడండి అంటే ,అధికారులు మాత్రం సభల్లో మాత్రం మేము చేసినంత అభివృద్ధి ఇంకెవ్వరూ చేయలేదన్నట్టు గొప్పలు పలుకుతారు తీరా చూస్తే అక్కడ శూన్యం ,పంచాయితీలో అభివృద్ధి శూన్యం అలాగే నామ మాత్రంగా అక్కడక్కడ చెపిస్తున్నాము చేస్తున్నాము అన్నట్టు చూపడానికి మాత్రం అధికారులు, పంచాయితీలో ప్రతి ఇంటి నుండి వెళ్ళే మురుగు నీరు, వెళ్ళాల్సిన కాలువల నిర్మాణం గుండా మురుగు నీరు వెళ్లకుండా అక్కడే నిలబడి పోయి ప్రజలకు రోగాలును సమస్యలను తెచ్చి పెడుతున్నాయి, సమస్యల వలయంలో చిక్కుకుని ప్రజలు అల్లాడుతుంటే అధికారులకు మాత్రం ఇవన్నీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు, పంచాయితీ అధికారులుప్రధానంగా కాలువల గుండా మురుగు నీరు వెళ్ళాలి అలాంటి ముఖ్యకాలువల్లో వెళ్ళని మురుగు నీరు,ఇకపోతే అధికారులు మాత్రం నాకెందుకులేఅన్నట్టుమొద్దునిద్రలో నిద్రిస్తున్నారు, ఇప్పటికైనా పై ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు,

# జిల్లాలో లాడ్జిలు, డాబాలు, హోటళ్లలో పోలీసుల దాడులు

**అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 20 మనంన్యూస్ :** జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు పోలీసులు నిన్న రాత్రి జిల్లాలోని లాడ్జిలు మరియు డాబాలు, హోటళ్లలో దాడులు నిర్వహించారు. డాబాలు, హోటళ్లలలో అక్రమంగా మద్యం వినియోగించకుండా అనుమానితులు లాడ్జిల్లో బస చేయకుండా తనిఖీలు చేపట్టారు. అక్రమ మద్యం నియంత్రణ %డ% ఎన్ఫోర్స్మెంట్ వర్క్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న డాబాలు, హోటళ్లలో చెకింగ్స్ కొనసాగాయి. హోటళ్లు, డాబాల్లో మద్యం విక్రయించడం, అనుమతించడం మరియు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నిషేధం. ఈనేపథ్యంలో జిల్లాలో ఎక్కడా కూడా డాబాల్లో మద్యం వినియోగానికి అనుమతి లేకుండా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సైలు, సి.ఐ లు, డీఎస్పీల ఆధ్వర్యంలో ఆయా పోలీసులు గట్టి చర్యలు తీసుకున్నారు. ప్రతీ డాబా, హోటల్ లాడ్జిలను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు.



# పేదలు నివాసం ఉన్న స్థలాలకు పట్టాలు ఇవ్వాలి

### – నీళ్ల ట్యాంక్ ను శుభ్రం చేశాము... నీళ్ల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసిన పేదలు

**గోరంట్ల ఏప్రిల్ 20 మనంన్యూస్ :** గోరంట్ల మండలం పాలసముద్రం క్రాస్ నందు పేదలు నివాసం ఉన్న సిపిఎం కాలనీ నందు ఇండ్ల స్థలాల సాధన పోరాట కమిటీ సభ్యులు కామ్రేడ్ ఆంజనేయులు అధ్యక్షతన విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి పేదలు సొంత ఇంటి స్థలాల హక్కుల కోసం వ్యక్తిగత అర్జీలు , నిరసన, పోరాటాలు ద్వారా కోరుతున్నారు. చివరికి గత్యంతరం లేక గౌరవ హైకోర్టును కూడా ఆశ్రయించగా హైకోర్టు పేదలకు మద్దతుగా నిలిచి పేదల నివాస స్థలాలకు హక్కులు 3 నెలలలో కల్పించాలని అధికారులకు ఆదేశించింది. సంవత్సరం పూర్తవుతున్న అధికారులు పట్టాలు ఇవ్వకపోవడం సిగ్గుచేటు. పేదలు అప్పులు చేసి వేల రూపాయలు వెచ్చించి సొంతంగా ఇల్లు నిర్మించుకొని కరెంటు , నీళ్లు సౌకర్యం లేకపోయినా అనేక ఇబ్బందుల మధ్య జీవిస్తున్నారు. నీళ్లు ఇచ్చి దప్పిక తీర్చాలని అధికారులను కోరారు. అధికారులు ప్రస్తుతం నిరూపయోగంగా ఉన్న నీళ్ల ట్యాంకర్ ను శుభ్రం చేస్తే నీళ్లు ఇస్తామని హామీ ఇవ్వగా అందుకు అనుగుణంగా నేడు పేదలందరూ కలిసి ట్యాంకర్ శుభ్రం చేయడం జరిగింది. అధికారులు చెప్పిన దాని ప్రకారం



తక్షణం నీళ్ల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈనెల 25వ తేదీన పేదలు నివాసం ఉన్న స్థలాలకు హక్కులు కల్పించి కరెంటు , నీరు సౌకర్యం ఏర్పాటుచేయాలనిమండలతహసిల్దార్ కార్యాల యం వద్ద నిరసన కార్యక్రమం చేయాలని సమావేశంలో పేదలు ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశులుఇండ్ల స్థలాల సాధన పోరాట కమిటీ నాయకులు వెంకట లక్ష్మమ్మ ,లక్ష్మీదేవి,అస్వర్తమ్మ,ఫక్రుద్దీన్ ,షామీర్,రవీంద్ర , రామాంజనేయులు , రత్నమ్మ ,షాతాజ్ ,సుకన్య ,రజిని , శ్రీరాములు , శోభ , అనసూయమ్మ పాల్గొన్నారు.

# పాఠశాలకు బీరువా వితరణ



**పుట్టపర్తి ఏప్రిల్ 20 మనంన్యూస్ :** పుట్టపర్తి మండల పరిధిలోని ప్రశాంతి గ్రామం ప్రాథమిక పాఠశాలకు అదే పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న బత్తలపల్లి జగదీష్ బీరువాను వితరణ చేశారు. తన తండ్రి స్వర్గీయ దేవంగం చిదంబరప్ప తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం ఈ బీరువాను వితరణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాక పాఠశాల ఆవరణంలో పలువురికి తన తండ్రి పేరు మీద అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు.ఇవే కాక ఉపాధ్యాయులు జగదీష్, గోరంట్ల, పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాల్లో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. శ్రీ సత్య సాయి భక్తుల ఆర్థిక సహకారంతో పలువురు నిరు పేద మహిళలకు కుట్టు మిషన్లు, దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు, చెవిటి మిషన్లు, తదితర సామాగ్రిని అందజేస్తూ వారి మన్ననలను పొందుతుంటారు. పండుగల సమయాల్లో పేద మహిళలకు నిత్యవసర సరుకులు, పట్టణ ప్రాంతాల్లో ఉన్న యాచకులకు బట్టలు, దుప్పట్లు, తదితర సామాగ్రిని అందజేస్తూ తన ధాతృత్వాన్ని చాటుకుంటున్నాడు .

# విస్తృతంగా కార్డెన్ /సెర్చ్ తనిఖీలు

– అల్లర్లు.. గొడవల జోలికి వెళ్ళకండి



**పుట్టపర్తి ఏప్రిల్ 20 మనం న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు పోలీసులు విస్తృతంగా కార్డెన్ /సెర్చ్ తనిఖీలు నిర్వహించారు.తాడిమర్రి, కదిరి రూరల్, పట్నం కాలనీలో సీఐ ఎస్ఐ లు ,స్పెషల్ పార్టీ పోలీసులు , సిబ్బంది కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అనుమానిత వ్యక్తుల ఇళ్లతోపాటు ఇళ్లను రౌడీషీటర్‌లు ,ట్రబుల్ మాంగర్స్ , ఇళ్లను క్షుణంగా తనిఖీలునిర్వహించారు.అక్రమంమదంఅమ్మేనివాసాలనుతనిఖీలు నిర్వహించారు. అనుమాన స్పద ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించారు. రోడ్ సేఫ్టీ బాల్య వివాహాలు సైబర్ క్రైమ్ , శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. గొడవలు, అల్లర్లు జోలికి వెళ్లొద్దని , జీవితాలు నాశనం చేసుకోవద్దని సి ఐ సూచించారు.



# ఉరి వేసుకొని యువకుడు చింతకుంట హరినాథ్ రెడ్డి ఆత్మహత్య



**సింగనమల ఏప్రిల్ 20 మనం న్యూస్ :** సింగనమల మండల పరిధిలోని చిన్న జాలాపురం గ్రామానికి చెందిన చింతకుంట ఆదిరెడ్డి. ఓబుళమ్మ కుమారుడు చింతకుంట హరినాతరెడ్డి(28) ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హరినాథ్ రెడ్డి బిటెక్ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నం చేస్తు. ఇంటి వద్ద వ్యవసాయపనులుచూస్తూ ఉండేవాడు. కుటుంబ సభ్యులు. స్థానికుల వివరాల మేరకుశనివారంరాత్రిఇంటి వద్ద నుండి తోటవద్ద పడుకోవడానికి వెళ్లి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి మండల నాయకుడు బొమ్మన శ్రీరామ్ రెడ్డి చిన్నజాలల పురం గ్రామానికి వెళ్లి హరినాథ్ రెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

# ప్రజల ఆశాజ్యోతి...అభివృద్ధి మార్గదర్శకుడు చంద్రబాబు

- మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి
- పుట్టపర్తి టీడీపీ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు
- పుట్టపర్తి వృద్ధాశ్రమంలో సీఎం చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని మాజీ మంత్రి పల్లె ఆధ్వర్యంలో యజ్ఞం
- పుట్టపర్తిలో అన్నదానం చేసిన తెలుగుతమ్ముళ్లు
- కొత్తచెరువులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి
- నియోజవర్గ వ్యాప్తంగా అన్ని టీడీపీ కార్యాలయాల్లో మాజీ మంత్రి ఆధ్వర్యంలో నియోజవర్గ వ్యాప్తంగా టీడీపీ శ్రేణులు సంబరాలు
- వేడుకల్లో భారీ స్థాయిలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు



**పుట్టపర్తి ఏప్రిల్ 20 మనం న్యూస్ :** ప్రజల ఆశాజ్యోతి అభివృద్ధికి మార్గ దర్శకుడు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ముందుగా పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్త చెరువు లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 వ జన్మదినం సందర్భంగా స్థానిక టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కొత్త చెరువు మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహంలో విద్యార్థినులతో కలసి సీఎం బర్డే వేడుకలు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జరుపుకున్నారు. మాజీ మంత్రి చేతుల మీదుగా కేక్ కట్ చేసి విద్యార్థినీలకు కేక్ తినిపించారు. పుట్టపర్తి టిడిపి కార్యాలయంలో స్థానిక టిడిపి నాయకులతో కలిసి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డికేక్‌కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు సందర్భంగా పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని ఎనుములపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు ,వృద్ధాశ్రమం లో వృద్ధులకు బ్రెడ్లు పంపిణీ చేశారు.పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని కమ్మవారి పల్లి రోడ్డు సమీపంలో ఉన్న సాయి అనుగ్రహ వృద్ధాశ్రమంలో చంద్రబాబు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో యజ్ఞం నిర్వహించారు. అక్కడే ఉన్న వృద్ధులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పల్లె కుటుంబ సభ్యుల జన్మదిన వేడుకలకు అన్నదాన కార్యక్రమం అందించే విధంగా ఆర్థిక సహాయం అందిస్తామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడించారు. అక్కడి నుండి పుట్టపర్తి మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా టిడిపి యువ నాయకులు సురేష్ చౌదరి ,కృష్ణ ప్రసాద్ , కోనంకి గంగాధర్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.అక్కడికి వారందరికీ అన్న వితరణ చేశారు.ప్రతిఒక్కరూఇలాంటి సేవా కార్యక్రమాలను అలవర్చుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా నియోజవర్గ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేపట్టిన తెలుగు తమ్ముల్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ జన్మ దిన వేడుకల్లో పుట్టపర్తి నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు రామారావు, లక్ష్మీపతి , గంగాధర్ నాయుడు సామకోటి ఆదినారాయణ గంగన్న, అంబులెన్స్ రమేష్, సురేష్ చౌదరి, కృష్ణ ప్రసాద్, నాగరాజు, టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సరుకు రవాణా చేయాల్సిన వాహనాలలో కూలీలను ప్రమాదకరంగా తీసుకెళ్తున్న రెండు లగేజ్ వాహనాలు సీజ్

– జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో తనిఖీలు చేపట్టిన విడపనకల్లు పోలీసులు



**అనంతరం క్రైమ్ ఏప్రిల్ 20 మనం న్యూస్ :** సరుకురవాణా చేయాల్సిన వాహనాలలో కూలీలను ప్రమాదకరంగాతీసుకెళ్తున్నరెండులగేజీ వాహనాలను విడపనకల్లు పోలీసులు జిల్లా సరిహద్దు చెక్ పోస్టు వద్ద సీజ్ చేశారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో ఎస్సై ఖాజా హుస్సేన్ ఆధ్వర్యంలో పోలీసులు ఈరోజు జిల్లా సరిహద్దులో తనిఖీలు చేపట్టారు. కర్నాటక సరిహద్దు గ్రామాల నుండీ ఉరవకొండపరిసరాలలోని పొలాల్లో పని చేయడం కోసం లగేజీ వాహనంలో కిక్కిరిసిన విధంగా కూలీలను తరలిస్తున్నట్లు ఎస్సై గుర్తించారు. ఈ వాహనంతో పాటు ఉరవకొండ నుండీ కర్నాటకకు అధికంగా కూలీలను తీసికెళ్తున్న ఇంకో వాహనాన్ని గుర్తించి సదరు రెండు వెహికల్స్ లో కూలీలందర్నీ కిందకు దింపి ప్రయాణీకుల ఆటోల్లోవెళ్లమనిసూచించారు. రెండు వాహనాలను సీజ్‌చేసి గుంతకల్లు ఆర్టీఏ అధికారులకు పంపారు.



# ‘పర్యాటక వలయాలతో ప్రాంతాల ఆర్థిక అభివృద్ధి’

– చరిత్రకారుడు మైనాస్వామి

**గోరంట్ల ఏప్రిల్ 20 మనం న్యూస్ :** పర్యాటక వలయాలు పర్యాటక మండళ్లు ఏర్పాటు చేయడం ద్వారా ఆయా ప్రాంతాల లో ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని పర్యాటక నిపుణుడు చరిత్రకారుడు మైనా స్వామి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉగాది పురస్కారం అందుకున్న సందర్భంగా తిరుపతి ప్రెస్ క్లబ్ ఏర్పాటుచేసిన అభినందన సభలో చరిత్రకారుడు మైనస్ స్వామి మాట్లాడుతూ రాష్ట్ర స్థూల ఉత్పత్తితోపాటు జాతీయ స్థాయిలో దేశ స్థూల ఉత్పత్తి పెరగడంలో కూడా పర్యాటకం దోహదపడుతుందని వివరించారు. పూర్వ అనంతపురం జిల్లా మడకశిర సమీపంలోని హేమావతి సిద్దేశ్వరాలయం వద్ద నుంచి తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి వరకు ఆలయ పర్యాటక వలయం అభివృద్ధిపై ప్రాథమిక నివేదికను ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు కు సమర్పించినట్టు తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో పర్యాటక వలయాల్లో ఆలయాలు ముఖ్య భూమిక ను పోషిస్తున్నాయని ఆలయ పర్యాటకం ద్వారా ఆయా ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపడి ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని మైనా స్వామి పేర్కొన్నారు. కాణిపాకం, చంద్రగిరి, శ్రీనివాస మంగాపురం,తిరుపతి, తిరుచానూరు, గుడిమల్లం, శ్రీకాళహస్తి, ఒంటిమిట్ట తదితర ఆలయాలను కలుపుతూ సరికొత్త వలయానికి శ్రీకారం చుట్టాలని పర్యాటక శాఖకు విజ్ఞప్తి చేశారు. ఆలయ పర్యాటక వలయాలు పర్యాటక మండళ్లు ఏర్పాటు ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉగాది పురస్కార గ్రహీత ఎస్వీబీసీ ఛానల్ ప్రతినిధి పురుషోత్తం నాయుడు మాట్లాడుతూ భక్తి ఆధ్యాత్మికత పర్యాటక రంగాల ప్రచారానికి సాయశక్తుల కృషిచేస్తున్నాననిచెప్పారు.ఉగాది పురస్కారాల గ్రహీతలు మైనా స్వామి పురుషోత్తమ నాయుడు ల కృషి నేటితరం జర్నలిస్టులకు ఆదర్శమని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మురళి కార్యదర్శి బాలచంద్ర కొనియాడారు. సీనియర్ జర్నలిస్టులు దినేష్ శ్రీధర్ శ్రీ నగేష్, శ్రీకాళహస్తి గిరి, శ్రీనేతాజీ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



# ఘనంగా నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు



**అమడగూరు ఏప్రిల్ 20 మనంన్యూస్ :** అమడగూరుమండలం,ప్రజల ఆశాజ్యోతిఆంధ్రప్రదేశ్అభివృద్ధిమార్గదర్శకుడుముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు అమడగూరు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ కన్వీనర్ గోపాల్ రెడ్డి ఆధ్వ ర్యంలోభారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో అనుభవజ్ఞుడైనా సమర్థవంతమైన నాయకత్వం లక్షణాల్లో కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉండటం తెలుగు ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు అప్పట్లో ఉన్న ఆంధ్రప్రదేశ్, ఇప్పుడిప్పుడే అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని దానికి ముఖ్య కారణం పారదర్శకుడు అభివృద్ధి కారకుడు మన ప్రియతమ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కలలో కన్నా స్వర్ణాంధ్ర ఏపీ 2024 విజన్ సకారం కావాలని కోట్లాదిమంది తెలుగు ప్రజల మధ్య మరెన్నో పుట్టినరోజు వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు మరియు మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మరియు శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమంలో రోగులకువృద్ధులకు బ్రెడ్లు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రెక్షన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కాలే నాయక్, టైలర్ రామాంజులు, ప్రధాన కార్యదర్శి టైలర్ రమణ సీనియర్ నాయకులు రాజారెడ్డి సుధాకర్ రెడ్డి కుమార్ రెడ్డి రామచంద్రారెడ్డి వడ్డెర్ల సంఘం అధ్యక్షుడు వలిపి కిష్టప్ప డి కృష్ణారెడ్డి, మామిడి మాకులపల్లి రాజారెడ్డి,పల్లి పి రామచంద్ర , వెంకటరమణ నాయక్, మధుసూదన్, తిరుపాల్ డీలర్లు ఈశ్వరప్ప రాజారెడ్డి వార్డ రమణ, అంజి శ్రీనివాసులు మహబూబ్ బాషా అబ్దుల్ రహాల్ ఫీల్డ్ అసిస్టెంట్లు ఉప్పుతోల రంగప్ప పేరవాండ్లపల్లి కిష్టప్ప రంగప్ప నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి

మానవ హక్కుల సంఘం నాయకులు

**అనంతపురం అగ్రికల్చర్ ఏప్రిల్ 20 మనం న్యూస్ :** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం విరుపాపురం గ్రామానికి చెందిన దొమ్మర ఆదినారాయణ (47) పై శనివారం దాడి చేసిన పెద్దవడుగూరు మండల కేంద్రానికి చెందిన అధిక వడ్డీ వ్యాపారులు ఎస్.మమ్మద్ రఫీ, మౌలాలి పై చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మానవ హక్కులకు భంగం వాటిల్లే విధంగా వడ్డీ వ్యాపారులు ప్రవర్తించడం దుర్మార్గం అన్నారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోకపోతే జాతీయ మానవ హక్కుల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని జానయ్య, ఎం.ఆంజనేయులు, ఎం.రవి ఈ సందర్భంగా ఒక ప్రకటనలో తెలిపారు. వడ్డీ వ్యాపారులు దాడి చేసిన విషయాన్ని డిజిపి, డిఐజి, ఎస్ పి దృష్టికి తెస్తామని వారు తెలిపారు.

# ప్రతిభావంతులైన విద్యార్థులకు అవార్డుల ప్రధానోత్సవం

**హిందూపురం టౌన్ ఏప్రిల్ 19 (మనంన్యూస్):** స్థానిక సువర్ణ భారతి జూనియర్కళాశాలఇంటర్మొదటిసంవత్సరంరెండవ సంవత్సరం విద్యార్థులు అత్యుత్తమ మార్కుల సాధించిన వారందరిని అభినందిస్తూ ఆదివారం అభినం దన సభ కార్యక్రమం శ్రీ వాసవి ధర్మశాల ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు ఇతర స్కూలు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సువర్ణ భారతి కళాశాల చైర్మన్ నీలకంఠ రెడ్డి, ఏవో అనిల్, పాంచజన్య శ్రీనివాసులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ముస్లింలకు సంబంధించిన వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తాం

- కొత్తచెరువు నడి ఒడ్డున ఉన్న వక్ఫ్ భూములు పరిశీలించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**కొత్త చెరువు ఏప్రిల్ 20 మనంన్యూస్ :** ముస్లిం మైనార్టీలకు చెందిన వక్ఫ్ ఆస్తులకు ప్రభుత్వం ఆధ్వర్యంలో పరిరక్షిస్తామని మాజీ డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. కొత్త చెరువు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న ముస్లింల షాది ఖానా ,వక్ఫ్ భూములను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్థానిక కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు,ముస్లిం మత పెద్దలతో కలిసి పరిశీలించారు. ఆక్రమణకు గురైన వక్ఫ్ భూములను స్వాధీనం చేసుకొని వాటికి రక్షణ కల్పిస్తామని చెప్పారు. భవిష్యత్తులో ముస్లిం సోదరులు వివాహ వివాహ వేడుకలు జరుపుకునేందుకు సాదీఖానా తో పాటు అక్కడ నిరుపయోగంగా ఉన్న భవనాలను ఉపయోగంలోకి తీసుకొచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వక్ఫ్ ఆస్తులను ఎవరు అక్రమిచ్చుకున్నా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముస్లిం మైనార్టీ వర్గాల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం అన్నారు. 2014 నుంచి 2016 వరకు రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రిగా తాను సేవలందించానని ఆ సమయంలో ఒక చెరువు షాదీ ఖానా నిర్మాణం పలు అభివృద్ధి కార్యక్రమాలకు సుమారు 15 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశామని తెలిపారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో ముస్లిం సంక్షేమానికి నయా పైసా కూడా ఇవ్వలేదని చెప్పారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ పెద్దపెట్టవేసిందని తెలిపారు ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని తెలుగుదేశం పార్టీని ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకోవాలని కోరారు.అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకల సందర్భంగా కొత్త చెరువు మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. స్థానిక టిడిపి నాయకులు ఏర్పాటుచేసిన భారీ కేక్ ను మాజీమంత్రి పల్లె చేతులమీదుగా కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి చంద్రబాబు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కొత్త చెరువు మండల కేంద్రంలోని ప్రభుత్వం బాలికల గృహంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు సందర్భంగా బాలికలతో కలిసి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకొని వారికి పంచి పెట్టారు. విద్యాభివృద్ధికి అహర్నిశలు కృషిచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ప్రతి విద్యార్థి రుణపడి ఉంటారని పలువురు విద్యార్థినులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెంట కొత్తచెరువుమండలకన్వీనర్లుశ్రీనివాసులురామకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు శాలెక్కగారి శ్రీనివాసులు , సూర్య ప్రకాష్ , కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ , కేశాపురం లక్ష్మీనారాయణ రెడ్డి, వెంకటేష్ , మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా, భాష,కొడవగాని పల్లి శివ , సురేష్ ,కిష్టప్ప ,సుధాకర్ ,మహిళా నాయకురాలు భాగ్య , కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు

**హిందూపురం టౌన్ ఏప్రిల్ 19 (మనం న్యూస్):** స్థానిక శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం పట్టణంలో స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ నందు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్హాజరయ్యారు. నాయకులు అందరూ కలిసి కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు చల్లగా ఉండాలి, మన రాష్ట్రం దేశంలో వెలిగిపోవాలి చంద్ర కాంతి చల్ల దనంతో ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, అందుకు ముఖ్యమంత్రిగా ఆయనే సమర్థులని కొనియాడారు.అమరావతి నిర్మాణానికి ఆద్యులు, రాజధాని లేని రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామి గా నిలబెట్టే శ్రద్ధ, సత్తా మీకే వుంది తెలుగుదేశం కీర్తి ప్రతిష్టలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి సమయమే తెలియక నిరంతరం శ్రమిస్తున్న మీకు ఈ తెలుగు జాతి ఎప్పటికీ మరవదు. మీరు నిండు నూరేళ్ళ ప్రజల గుండెల్లో జీవించాలని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే కార్యాలయం నందు ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శిబాలాజీతెలుగుదేశంపార్టీనాయకులందరూరక్తదాన శిబిరం నిర్వహి ంచారు. ఈ రక్తదాన శిబిరంలో 75 మంది రక్తదానం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలోకౌన్సిలర్లు,టీడీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జకీవుల్లా మరణంపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దిగ్భ్రాంతి

- ఇంతలోనే ఒక మంచి నాయకున్ని కోల్పోవాల్సి వస్తుందనుకోలేదు - జకీవుల్లా మరణం పార్టీకి తీరని లోటు.. ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం సిటీ ప్రతినిధి ఏప్రిల్ 20 మనంన్యూస్ :** నిన్నటి వరకు కలిసే కార్యక్రమాల్లో పాల్గొన్నాం ఇంతలోనే ఇంత ఘోరం జరుగుతుందని ఊహించలేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి, మాజీ ఎంపీ సైపుల్లా కుమారుడు జకీవుల్లా గుండెపోటుతో మరణించడంపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఇప్పటికీ నమ్మలేకపోతున్నానన్నారు. ఇటీవల ఒక కార్యక్రమంలో ఇద్దరం కలిసి తెలుగుదేశం పార్టీ విషయాల గురించి చర్చించుకున్నామని గుర్తు చేసుకున్నారు. అర్బన్ నియోజకవర్గంతో పాటు జిల్లా టీడీపీకి జకీవుల్లా చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆయన మరణం తీరనిలోటని ఎమ్మెల్యే అన్నారు. జకీవుల్లో తనకు ఎప్పటి నుంచో తెలిసినవ్యక్తికే ఎన్నికల ముందు నుంచి మా స్నేహం బలపడిందన్నారు. ఎన్నికల్లో తన గెలుపుకోసం ఎంతో కష్టపడ్డారన్నారు. అలాంటి నాయకుడు ఇంత తొందరగా దూరమవుతారని ఊహించలేదన్నారు. జకీవుల్లా తండ్రి సైపుల్లాతో పాటు ఆయనకుటుంబానికిఎమ్మెల్యేదగ్గుపాటితన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# గుమ్మేపల్లిలో నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు

అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి

**సింగనమల ఏప్రిల్ 20 మనం న్యూస్ :** సింగనమల నియోజకవర్గం సింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో నారా చంద్రబాబునాయుడు కి 75వ జన్మదిన వేడుకలు సింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణ్ శ్రీ ఆదేశానుసారం అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి సర్పంచ్ డేగల లలితమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధుల కృష్ణమూర్తి మాట్లాడుతూ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేసి, తెలుగు రాష్ట్రాలు సస్యశ్యామలం కావడానికి కృషి చేసిన అపర భగీరథుడు నారా చంద్రబాబు జన్మదినం జనం జరిపే పర్వదినం సందర్భంగా కార్యకర్తలు, నాయకులు కేక్ కట్ చేసి అధినేతకు శుభాకాంక్షలు తెలిపి అలుపెరుగని పోరాటంతో నిత్యం జనం కోసం, రేపటి భవిత కోసం పరితపించే నాయకుడు చంద్రబాబు. రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న, నాయకుడు చంద్రబాబు ఆయన పాలనతోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం అన్నారు ఈ కార్యక్ర మంలోతెలుగుదేశంనాయకులు కురువ ఓబుళపతి ఆదిరెడ్డి లక్ష్మయ్య శివయ్య నరసింహుడుఓబులేసుమల్లికార్జునప్రసాదుతాండవెంకటప్పవడ్డే రామాంజ



నేయులువడ్డేనల్లప్ప సురేష్ బెస్త రంగనాయకులు బాలబ్రహ్మాచారి బెస్త రామచంద్ర బెస్త ఓబులపతి బెస్త అంకన్న జనార్దన్ డేగల రమేష్ మంగళ లక్ష్మీ నాథ్ బెస్త రంగనాయకులు డేగల కిరణ్ వడ్డే నల్లప్ప పెద్ద ఓబులేసు గండే వెంకటేష్ ఓబయ్య గోవర్ధన్ రెడ్డి బాలిరెడ్డి చాకలి బాలన్న పూలకుంట ప్రకాష్ సురేంద్ర కురువ నల్లప్ప బోయ నాగేంద్ర కురువ శేఖర్ గండే కృష్ణమూర్తి డేగల హరీష్ పెద్దాపుల్లయ్య తదితరులు గ్రామస్తులు గ్రామస్తులు పాల్గొన్నారు